Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 213 విశాఖపట్నం, 06 జూన్ 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రాష్ట్ర ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా: చంద్రబాబు



అమరావతి: ఎన్నికల్లో కూటమికి అఖండ విజయం కట్టబెట్టినందుకు రాష్ట్ర ప్రజలకు మనస్ఫూర్తిగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెదేపా అధినేత చంద్రబాబు తెలిపారు. మీడియా సహా ప్రజలందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఈ ఐదేళ్ల తరహా ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. ఐదేళ్లలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయని చెప్పారు. సహజ సంపద విచ్చలవిడిగా దోచుకున్నారన్నారు. తాము మిగులు విద్యుత్ తీసుకొస్తే వైకాపా నాశనం చేసింది. 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచేసి ప్రజలపై భారం మోపారని వివరించారు.

**ఇలాంటి చరిత్రాత్మక ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు**

"వైకాపా పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ ఎలా ఇబ్బంది పడ్డాయో చూశాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలన్నదే మా ధ్యేయం. భావి తరాల భవిష్యత్తు కోసం ముందుకెళ్లాం. రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదు. దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలు శాశ్వతం. పార్టీలు కూడా సక్రమంగా పని చేస్తే మళ్లీ ప్రజలు ఆదరిస్తారు. ఇంత చరిత్రాత్మకమైన ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు. అమెరికాలో ఉండే వ్యక్తి కూడా తపనతో వచ్చి పనిచేశారు. పక్క రాష్ట్రాల్లో కూలీ పనులకు వెళ్లిన వ్యక్తులు కూడా వచ్చి ఓటు వేశారు. తెదేపా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఎన్నికలు ఇవి. ఎన్టీఆర్ పార్టీ పెట్టినపుడు 1983లో 200 సీట్లు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు ఊహించని విధంగా ఫలితాలు వచ్చాయి. కూటమికి 55.38 శాతం

(మిగతా 2లో)

## డబుల్ హ్యాట్రిక్ అదృష్టవంతులం : గంటా



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): వరుసగా ఆరు ఎన్నికల్లో విజయం సాధించిన రికార్డును పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి పంచుకోవడం ఆనందంగా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. చిరస్మరణీయమైన విజయాన్ని అందించిన భీమిలి నియోజక వర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. భీమిలి టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడుతూ టిడిపిలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఏడుసార్లు, ధూళిపాళ్ల నరేంద్ర ఆరుసార్లు గెలిచినప్పటికీ మధ్యలో ఓటమిని ఎదుర్కొన్నారని తెలిపారు. రాజకీయాల్లో రజతోత్సవ సంవత్సరమైన 2024 డబుల్ హ్యాట్రిక్ విజయంతో పాటు 92 వేలకు పైబడిన రికార్డు మెజారిటీని అందించిందని ఆనందం వ్యక్తం చేశారు. భీమిలి ప్రజలు సొంత కుటుంబ సభ్యుడి కన్నా ఎక్కువగా ఆదరించి అక్కున చేర్చుకున్నారని చెప్పారు. భీమిలిని ఆదర్శ నియోజకవర్గంగా

(మిగతా 2లో)

## ఏపీ పీజీసెట్ 2024 హాల్‌టికెట్లు విడుదల




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 విశ్వవిద్యా లయాలు, వాటి అనుబంధ పీజీ కాలేజీల్లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్స రానికి ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2024 (ఏపీ పీజీసెట్)కు సంబంధించిన హాల్‌టికెట్లను ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఈ ఏడాది పీజీసెట్

(మిగతా 2లో)

## అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందనలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో విశాఖపట్టణం జిల్లా అధికారులు, సిబ్బంది అనిర్వచ నీయ పాత్ర పోషించారని, అప్పగించిన బాధ్యతల్ని అత్యంత అంకిత భావంతో నిర్వర్తించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించారని, ఎన్నికల విధులను విజయ వంతంగా నిర్వహించారని ప్రశంసించారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఫలితాల వెల్లడి వరకు ఎన్నో రకాల ప్రక్రియల్లో అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం అయ్యారని, అవిశ్రాంత పని చేశారని పేర్కొన్నారు. జూన్ 04వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఉదయం నుంచే అందరూ తమ విధులను అంకితభావంతో నిర్వర్తించి నిర్ణీత సమయానికి ఫలితాలను వెల్లడించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. విశాఖ పార్లమెంట్, జిల్లా పరిధిలో అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల ఆర్వోలు, వారి పరిధిలోని సిబ్బంది మంచి పనితీరు కనబరిచారని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను, ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించారని కితాబిచ్చారు.

(మిగతా 2లో)

## జగదాంబ జంక్షన్ క్లాక్ టవర్ పనులను పరిశీలించిన జివిఎంసి కమీషనర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర సుందరీకరణలో భాగంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో జగదాంబ జంక్షన్ సమీపంలో నిర్మిస్తున్న క్లాక్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జోన్-4 పరిధిలో జగదాంబ జంక్షన్‌లో జరుగుచున్న క్లాక్ టవర్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరములో కూడళ్ల అభివృద్ధిలో భాగంగా జగదాంబ జంక్షన్ లో ఆకర్షణీయమైన క్లాక్ టవర్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులు దాదాపు పూర్తయ్యాయని క్లాక్ టవర్ కు ఆకర్షణీయమైన రంగులు వేసి అందంగా తీర్చిదిద్ది, క్లాక్ టవర్ ఆవరణ లో జరుగుచున్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, జగదాంబ జంక్షన్ రోడ్డు సెంటర్ మీడియన్ లో ఎత్తు పల్లాలు లేకుండా సమాంతరం చేసి ఆకర్షణీయమైన మొక్కలు నాటి వాటి నిర్వహణ పనులు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు వినయ్ కుమార్ ను కమీషనర్ ఆదేశించారు.

అనంతరం జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు జరుగుచున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. లేపాక్షి

(మిగతా 2లో)

## జూన్ 8 న మోదీ ప్రధానిగా మరోసారి ప్రమాణ స్వీకారం



దిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే బుధవారం ప్రధాని నివాసంలో కేంద్ర మంత్రివర్గం చివరిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా మోదీ కేబినెట్‌కు కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలపై కూడా ఆయన మాట్లాడారు.

"ఫలితాల్లో నంబర్ల గేమ్ కొనసాగుతూనే ఉంటుంది. ఇది రాజకీయాల్లో భాగమే. దశాబ్ద కాలంలో దేశ అభివృద్ధికి సర్కార్ ఎంతో కృషి చేసింది. అందుకు మీరూ ఎంతో శ్రమించారు. దీన్ని ఇలాగే కొనసాగించండి. అవినీతిపై పోరాటం మరింత పటిష్ఠంగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం అవినీతిని కొందరు (ప్రతిపక్షాలను ఉద్దేశిస్తూ) కీర్తిస్తున్నారు. ఈ సారి అవినీతిని రూపుమాపడంపై ఎన్డీయే దృష్టి సారిస్తుంది. ప్రపంచంలో భారత్ బలమైన శక్తిగా అవతరిస్తుంది. మనమంతా సమష్టిగా కృషి చేస్తే సరికొత్త అధ్యాయాన్ని లిఖించవచ్చు. ఇదే ప్రజలకు మోదీ హామీ" అని ప్రధాని అన్నారు.

"కొందరు 10 గంటలు పనిచేస్తే.. నేను దేశం కోసం 18 గంటలు శ్రమిస్తా. వారు రెండు అడుగులు వేస్తే.. నాలుగు అడుగులతో ముందుకు సాగుతా. అన్ని ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజల అభివృద్ధికి ఎన్డీయే కూటమి కట్టుబడి ఉంది" అని మోదీ పేర్కొన్నారు. సమావేశం అనంతరం ప్రధాని తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు.

జూన్ 8న మోదీ ప్రధానిగా మరోసారి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఈ కార్యక్రమం జరగనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



తాడేపల్లిగూడెం, (విశాఖ సమాచారమ్): ఏ.ఎస్.ఆర్ హోమియో పతి మెడికల్ కాలేజ్, తాడేపల్లిగూడెం మరియు ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, పిఠాపురంవారి సంయుక్త ఆధ్వర్యములో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వ హించబడినవి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం రిజిస్ట్రార్ డా. బి. శ్రీనివాసులు, పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమమును ప్రారంభించారు.

ఈ కార్యక్రమములో సుమారు వందకు పైగా ఓషధ మొక్కలు, పళ్ల మొక్కలు, నీడను ఇచ్చే మొక్కలు నాటడము మరియు కళాశాల ఆవరణ లో ఉన్న మొక్కలను గుర్తురించి వాటికి శాస్త్రీయ నామము మరియు వాడు నామములు తో ప్రదర్శన బోర్డులు కుడా ఏర్పాటు చేయడమైనది. అలాగే విద్యార్థులతో ప్లాంట్ అడిట్ కూడా నిర్వహించి నాటిన మొక్కలను పెంచి పెద్దచేసే భాధ్యతను విద్యార్థులకు మరియు సిబ్బందికి అప్పగించడమం జరిగినది. ఈ సందర్భముగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహు మతులు ప్రశంసా పత్రములు అతిథుల చేతులమీదుగా ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భముగా డా.బి. శ్రీనివాసులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, మన అందరి భాద్యత అని, కీటకాలలో అతిముఖ్యమైన తేనెటీగలు లేక పోతే మానవ మనుగడ సాధ్యము కాదని, ప్రతిఒకరు ఒక మొక్క నాటాలని అగ్రో హెరీమియోపతి అనే అంశమై హార్టికల్చర్ విశ్వ విద్యాలయం లో రానున్న రోజులలో పరిశోధన అవకాశములు కొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వారి సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమములో ఏ ఎస్ ర్ హెరీమియోపతిక్ మెడికల్ కళాశాల, ప్రిన్సిపల్, ప్రొఫెసర్ డాక్టర్ యు. ఎస్. వి ప్రసాద్, మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి ప్రతో రోజు మొక్కలకు, నీళ్లు పోసి పెంచి పెద్దచేయాలని, రానున్న రోజులలో వారు నాటిన ఈమొక్కలే సాక్షాలు లు గా ఉంటాయని,



భావితరాలు బాగుండాలి అంటే ఈ రోజు మనం నాటిన మొక్కలే కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమములో ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, కన్వీనర్ మరియు ఎఎస్ఆర్ హెరీమియోపతిక్ మెడికల్ కళాశాల అనాటమి విభాగాధిపతి ప్రొఫెసర్ డా. ఆనంద కుమార్ పింగళి మాట్లాడుతూ ప్రతి మొక్క ఒక ఆక్సిజెన్సిలిండెర్ వంటిదని, "నా మొక్క నాశ్వాస' అనే నినాదంతో ట్రస్ట్ ద్వారా పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయడం జరుగుతొందని అన్నారు.

ఈ కార్యక్రమములో ప్రొఫెసర్ డాక్టర తులసి వెంకటేశ్వరులు, ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద రావు, ప్రొఫెసర్ డాక్టర్ సి వి ఎస్ ఆర్ ప్రసాద్ కళాశాల ఇతర అధ్యాపకులు, విద్యార్థులు ట్రస్ట్ ప్రతినిధులు పి కలికి మూర్తి, రామకృష్ణ మరియు ఇతర ట్రస్ట్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9వ తేదీన చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం

### హాజరుకానున్న నరేంద్ర మోడీ



అమరావతి, (విశాఖ సమాచారమ్): ఏపీలో టీడీపీ,బీజేపీ, జనసేన కూటమి తిరుగు లేని విజయం సాధించడం తో.. చంద్రబాబు ప్రమాణ స్వీకారంపై చర్చ ప్రారంభ మైంది. ఫలితాలకు ముందు ఈ నెల 9న జగన్ ప్రమాణ స్వీకారం ఉంటుందని వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున ప్రచారం చేయగా..

ఇప్పుడు అదే రోజున చంద్ర బాబు ప్రమాణస్వీకారం ఉంటుందని టీడీపీ శ్రేణులు ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాజధాని అమరావతిలో చంద్రబాబు ప్రమాణస్వీకారం ఉంటుందని టీడీపీ

(మిగతా 2లో)

# ఏపీ, ఒరిస్సాలో ఎన్డీఏ కూటమి గెలుపుపై హర్షం



పాడేరు, (విశాఖ సమాచారమ్): 2024 ఎన్డీయే ద్వారా నే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతాయని వైసీపీ గెలిచినా వారివల్ల అభివృద్ధి సున్యం అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నారు, సాధారణ ఎన్నికలు ఫలితాల సందర్భంగా దేశ వ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా భాజపా, టీడీపీ,జనసేన,ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపొందిన శుభ సందర్భం గా బుధవారం పాడేరు లో పత్రికలుకు ప్రకటన విడుదల చేశారు, ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మైనారిటి రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ ఎన్డీఏ ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా లో విజయ సాధించడం బీజేపీ పార్టీ కొత్త రాష్ట్రాల్లో విజయ దుందుభి మ్రోగించడం పట్ల రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు, భారత్ లో మూడోసారి మోడీ నరేంద్ర మోడీ ప్రధాని మంత్రి కనునున్నారు అని,అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో అరాచక పాలన కు అంతం అయ్యింది అని ఇప్పటి కైనా జగన్మోహన్ రెడ్డి కి జ్ఞానోదయం కలగాలని ఆయన అన్నారు,పాడేరు అరకు వేలి ,అరకు పార్లమెంట్ లో వైసీపీ విజయం సాధించి నా రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి , కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాని గా రెండు ప్రభుత్వాలు ఏర్పాటు కానున్నాయి అని కేంద్రంలో దగ్గుబాటి పురంధేశ్వరి మంత్రి కానున్నారు, సీఎం రమేష్ కూడా కేంద్ర మంత్రి కానున్నారు అని రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ అతి ముఖ్యమైన రాష్ట్ర మంత్రివర్గం లో ఉండనున్నారు అని తెలిపారు.

పాడేరు,అరకు ఎంపీ ఎమ్మెల్యే లు గా ఇక్కడ గెలిచి నా వైసీపీ రాష్ట్రంలో చిత్తుగా ఓటమి చెందిందని ఇప్పటికే వైసీపీ శ్రేణుల్లో ఆందోళన చెందు తున్నారు అని తెలిపారు, ఎన్డీఏ ద్వారా అభివృద్ధి గిరిజన ప్రాంతాల్లో జరుగుతాయి అని ప్రజలు ఇకనైనా గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఆలోచన చెయ్యాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ నాయకులు కుడుముల వెంకట రమణ,బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లకే స్వాతి, బీజేపీ పాడేరు మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర .తది తరులు పాల్గొన్నారు,

# మినుములూరు పి హెచ్ సి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా,, జమాల్ బాషా



పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్" సి జమాల్ బాషా బుధవారం మండలంలోని మినుములూరు పి హెచ్ సి ని సందర్శించారు రికార్డులను పరిశీలించి, మాత శిశు మరణాలు సంభవించకుండా చూడాలని ఆసు పత్రి వైద్యాధికారి ఎ, గోపాల కృష్ణ కు తెలిపారు అనంతరం ఆయన మినుములూరు సబ్ సెంటర్ లో జరుగుతున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ, బాలింతలకు తగు జగ్రత్తలు తెలిపారు తరువాత గత నెలలో మలేరియా పాజిటివ్ కేసులు నమోదైన వనుగుపల్లి పంచాయితీ శివారు పివిటిజ గ్రామమైన చింతగున్నలు సందర్శించారు వైద్యసిబ్బంది ఇచ్చిన యాక్ట్ (articinet combination therapy) మందులు వాడి తమ జ్వరాలు తగ్గించుకోమని మలేరియా బాధితులకు తెలియపరచటం లో సంతృప్తి వ్యక్తం చేశారు గ్రామం లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి స్వంతం గా గ్రామస్థులతో మాట్లాడుతూ వైద్య సేవలు అందించారు ఎపడిమిక్ సీజన్ అంతా మలేరియా, డెంగ్యూ, టైఫైడ్, పచ్చకామెర్లు వంటి వ్యాధులు ప్రభల కుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలి అని వివరించారు ఈ కార్యక్రమం లో మినుములూరు వైద్య సిబ్బంది బొంతు ఎలీషా సింహాచలం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేసారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారి తెలియజేసారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

# పవర్ లోకి పవర్ హౌస్..!

పవన్ కళ్యాణ్.. తన బలమేంటో.. బలహీనతలేంటో స్పష్టంగా తెలిసిన నిఖార్సయిన సైనికుడు..

యుద్ధంలోనైనా... రాజకీయంలో అయినా సేనానికి కావలసిన ప్రధాన లక్షణం అదే.

అటు తర్వాత స్పష్టమైన లక్ష్యం.. దానిని సాధించగలిగే తెగువ..ఇంకా తన బలహంపై పట్టు.తన వైఖరి స్పష్టంగా చెప్పగలిగే నిబద్ధత.

ఎక్కడ తగ్గాలో ముందు తెలుసుకుని ఎలా నెగ్గాలో ఔపోసన పట్టిన యోధుడు..

మనం ఎక్కడ ఉన్నాం..గత ఎన్నికల్లో ఏం సాధించాము కార్యకర్తలకు స్పష్టం చేస్తూ

గతంలో కనీసం పది సీట్లు కూడా తెచ్చుకోలేకపోయిన మనకి ముఖ్యమంత్రి పదవి అడిగే సీనుందా అంటూ తన మెచ్యూరిటీని ప్రకటించిన స్థితప్రజ్ఞుడు.

వైసిపి మరోసారి అధికారంలోకి రాకూడదనే తన వైఖరి స్పష్టం చేయడమే గాక అందుకోసం తన శక్తులన్నీ ఒడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ఆవిర్భావానికి కారకుడైన నిజమైన రాయబారి..పవన్ కళ్యాణ్..!

ప్యాకేజీ స్టారన్నారు.. ఊరుకున్నాడు.. నిలకడ లేనోడని నిందలెత్తారు.. నిలబడ్డాడు..

ముగ్గురు పెళ్లాలంటూ వ్యక్తిగత జీవితంపై కూడా బురద జల్లే ప్రయత్నం చేశారు.. జూలు విదిలించాడు.. తిరగబడ్డాడు..

వేషాలేసుకునేటోడు రాజకీయం ఏం చేస్తాడు.. ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని ఎకసెక్కాలాడారు.. చూపిస్తా ఆగమంటూ జగన్‌కే హెచ్చరికలు చేశాడు.

అంతటి మెగాస్టారే చాప చుట్టేసాడు. ఇంక ఇతగాడెంతని చిన్న చూపు చూసారు. కళ్ళు తెరిపించాడు. విశ్వరూపమే చూపించాడు..

తానే గెలవలేనోడు ఇంక ముందుండి పార్టీని ఏం నడిపిస్తాడని నవ్వుకున్నారు..

21..బోణీ.. ఇక వినిపిస్తుంది చూడు ఢిల్లీ వరకు నా వాణి.. సవాలు స్వీకరించాడు.. మొనగాడయ్యాడు..

ఎన్నో విన్నాడు... అన్నీ భరించాడు.. రాయిలా..రాయల్ గా నిలబడ్డాడు..

2024 ఎన్నికల్లో అన్నీ తానే అయి కథ నడిపించాడు..

ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఏర్పడడానికి తానే కా"రణమై".. ఇంకెప్పుడూ కలవరనుకున్న నరేంద్ర మోడీని.. చంద్రబాబుని కలిపి అధికార పార్టీకి కలవరం.. కంపరం పుట్టించాడు..!

అసలు వైసిపి వ్యతిరేక పవనం మొదలు కావడమే పవన్ కళ్యాణ్ తో.. ఉద్దానంలో ఆగని పోరాటంతో పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక వాతావరణానికి మొదటగా తెర ఎత్తాడు..

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ఎలుగెత్తుతూ జగన్ గుండెలో తొలిసారిగా భయం పుట్టించి అసలు చంద్రబాబు కంటే పెద్ద ప్రమాదం పవనే అన్న భావనకు ఊపిరి పోశాడు..

అంతే..అక్కడి నుంచి జగన్ తప్పుల మీద తప్పులు చేస్తూ ఎన్నికల నాటికి సెల్ఫ్ గోల్ వేసుకున్నంత పని చేశారు..!

విశాఖ విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్ ను అడ్డుకోవడంతో మొదలైన జగన్ వ్యతిరేక పవనాలు అలా నానాటికీ ఉధృతమై ఇదిగో..ఫలితాల నాటికి వైసిపి చతికిలపడిపోయింది.

చంద్రబాబు అరెస్ట్..జగన్ ఏమి ఆలోచించారో గాని అది ఖచ్చితంగా బెడిసికొట్టింది. చంద్రబాబుని రెండు మెట్లు ఎక్కించింది.. అదే సమయంలో లోకేష్ ఇమేజ్ ను పెంచింది..ముద్దపప్పు అని ఎగతాళి చేసిన లోకేష్ ఆ సమయంలో గట్టిగా నిలబడి చంద్రబాబు అరెస్టు ఉదంతాన్ని జాతీయ స్థాయి నాయకుల దృష్టికి తీసుకువెళ్ళడంలో కృతకృత్యులయ్యాడు. అంతే కాదు.. అప్పుడే ఎన్టీఆర్ కూతురు.. బాబు సతీమణి.. లోకేష్ తల్లి అయిన భువనేశ్వరి తొలిసారిగా ప్రజల్లోకి వచ్చి తన కుటుంబం పట్ల.. పార్టీ పట్ల సానుభూతి పెరగడంలో ముఖ్యభూమిక పోషించారు.. ఇక్కడ కూడా పవనే.. మొత్తంగా బాబు వర్గం వెనక ఉండి విషయాన్ని మోడీ వరకు తీసుకువెళ్ళి రాష్ట్రంలో పరిస్థితి ఇదీ అని పెద్దాయనకు వివరించి ఆయన దృష్టిని చంద్రబాబు వైపు మళ్ళించడంలో సఫలీకృతులయ్యారు.. ఇదే మొన్నటి ఎన్నికల్లో అత్యంత కీలకం..

అన్నిటిలో పవనే సెంటర్ పాయింట్..! అన్నిటి కంటే ముందుగా.. 2024 ఎన్నికల్లో వైసిపి వ్యతిరేక ఓట్లు చీలిపోకూడదు అనే కీలకమైన నినాదాన్ని ఎత్తుకుని దానికే కట్టుబడి ఉండి ఎన్నో రాజీలకు తలొగ్గి ఈ ఎన్నికలను మహాసంగ్రామంగా మార్చిన నిన్నటి అజ్ఞాతవాసి..నేటి కూటమి హస్తవాసి..! రేపటి స్థిర నివాసి..!!

సినిమా హీరో రాజకీయంగా జీరో అనుకుంటే.. మోడీకి..బాబుకి యారోగా మారి..ప్రత్యర్థి నీరు గారి నీరోగా అవతరించిన పరిస్థితి కల్పించిన పవన్ కళ్యాణ్ 2024 ఎన్నికల్లో నిస్సందేహంగా.. రియల్ హీరో..!

ఇక్కడితో కథ అయిపోదు. రేపు కూటమి ఆధ్వర్యంలో ఏర్పడే ప్రభుత్వంలో పవన్ పాత్ర కీలకం. చంద్రబాబు తర్వాత జనసేనాని ఖచ్చితంగా నంబర్ టూ.. ఉపముఖ్యమంత్రి అని ఇప్పటికే ప్రచారం మొదలైంది. హామీల అమలులో పవన్ నిక్కచ్చిగా ఉంటారు. రాజీపడరు.అలాగే మోడీతో తనకు గల సాన్నిహిత్యాన్ని సొంతానికి గాక రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగించడం ద్వారా ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ ఎనలేని మేలు చేయబోతున్నారన్నది నిస్సందేహం. సో.. ఆ కోణంలో ఎన్నికల ముందు..ఎన్నికల్లో.. అటు తర్వాత కూడా..ఈ రాష్ట్రంలో వీచేవి ఖచ్చితంగా పవనాలు.. పవన్ కళ్యాణ్.. మెగా కుటుంబంలో పుట్టిన మొనగాడు..

ఎనీ డౌట్ !

ఎలిశెట్టి సురేష్ కుమార్
జర్నలిస్ట్
9948546286

# శనైశ్చర గ్రహ జయంతి (శనీశ్వరుని జయంతి)

ఈనెల 6వ తేదీ 2024వ గురువారం వైశాఖ బహుళ అమావాస్య రోజున శనీశ్వరుని జయంతిగా తెలియవచ్చుచున్నది.

ఈరోజు తిల తైలాభిషేకముల ద్వారా శనీశ్వరుని పూజించినచో వారి వారి కష్టములు తొలగి సుఖజీవులగుదురు

శనీశ్వరుని ఆరాధించడం వలన మన జీవితంలో గల ఆటంకములు. అడ్డంకులు కష్టాలు...తొలగి సుఖసం తోషాలతో వర్ధిల్లుదరు.

కావున ఈ రోజున జరుపబడే తిల తైలా అభిషేక పూర్వక శనీశ్వర గ్రహారాధనలిలో మీరందరూ పాల్గొని తరించగలరని కోరుచున్నాము

ముఖ్యంగా మకర ...కుంభ...మీన .. వృషభ... కన్యా రాశుల వారు ఈ శనీశ్వరగ్రహరాధనలో పాల్గొన్నచో వారికి గల శని గ్రహ దోషములు తొలగి సుఖశాంతులు పొందగలరు అని తెలియపరుచుచున్నాము.

మీ మీ గోత్రనామములు తెలిపి ఈ కార్యక్రమములో పాల్గొని శనీశ్వరానుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

ఇందు నిమిత్తమై....

501/- రూపాయి సమర్పణ

చేయవలసిందిగా కోరుచున్నాము...

ఇదే నెంబర్ కు గూగుల్ పే మరియు ఫోన్ పే సౌకర్యము గలదు అని తెలియపరచుచున్నాము

శనైశ్చరానుగ్రహ సిద్ధిరస్తు
మీ
యజ్ఞ నారాయణ శర్మ
సెల్..@98494 35296


విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179


పంచాంగం

గురువారం 06-06-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంతరుతువు
వైశాఖమాసం

| | |
|---|---|
| తిథి | : బ. అమావాస్య సా. 05.58 |
| నక్షత్రం | : రోహిణి రా. 08.35 |
| వర్జ్యం | : ప. 12.46 ల 02.19 |

# చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో స్థానిక టీడీపీ కార్యాలయంలో కూటమి పార్టీలు అఖండ విజయం సాధించడంతో నారా చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడి, పవణ్ కళ్యాణ్‌ల చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పాలాభిషేకం చేశారు.అనకాపల్లిలో కొణతాల రామకృష్ణ అఖండ విజయం సాధించిడానికి కృషి చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

(మొదటి పేజీ తరువాయిలు)

## రాష్ట్ర ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా: చంద్రబాబు

ఓట్లు వచ్చాయి. 45.60 శాతం తెదేపాకు, 39.37 శాతం వైకాపాకు వచ్చాయి. అవినీతి, అరాచకాలతో పనిచేసినందునే ఆ పార్టీకి ఇలాంటి గతి పట్టింది.

**మా కార్యకర్తలను హింసించారు**

ఈ ఐదేళ్లు మా కార్యకర్తలు చాలా మంది ఇబ్బంది పడ్డారు. వారు కంటినిండా నిద్రపోలేదు. ప్రాణాలతో ఉండాలంటే జై జగన్ అనాలని హింసించారు. జై తెలుగుదేశం.. జై చంద్రబాబు అంటూ ప్రాణాలు వదిలిన పరిస్థితిని చూశాం. కార్యకర్తల త్యాగాల ఫలితమే ప్రజాస్వామ్యాన్ని కాపాడింది. మీడియా కూడా ఐదేళ్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రజాస్వామ్యమే సిగ్గుతో తల దించుకునే ఘటనలు జరిగాయి. ఎవరినైనా.. ఏదైనా చేయొచ్చని దాడులు చేశారు. విశాఖపట్నం వెళ్తే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను వెనక్కి పంపించేశారు. కేసులు ఎందుకు పెట్టారని ఎవరైనా అడిగితే అరెస్ట్ చేశారు.

మేం పాలకులం కాదు.. సేవకులమని పనిచేస్తాం. మా ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడానికి వీల్లేదని పవన్ పట్టుబట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన కృషి చేశారు. పవన్‌తో పాటు కూటమిలో భాజపా భాగస్వామ్యమైంది. ఎలాంటి పొరపాటు లేకుండా మేమంతా కలిసి పనిచేశాం. ఎన్డీయేలో భాగస్వాములుగా బాధ్యతతో ముందుకెళ్లాం. సమష్టి కృషితోనే అనూహ్య విజయం సాధించగలిగాం" అని చంద్రబాబు చెప్పారు.

## డబుల్ హ్యాట్రిక్ అదృష్టవంతులం : గంటా

తీర్చిదిద్దుతానని, ప్రజల అంచనాలకు తగ్గట్టు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. భారీ మెజారిటీ కోసం ఎన్నికల్లో కష్టపడిన భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలు, మధురవాడ, సింహాచలం, ఎల్లపువాని పాలెం, నగరంలోని కొండ వాలు ప్రాంతాల నాయకులు, కార్యకర్తలను అభినందించారు. లోకల్ మేనిఫెస్టో అమలుకు కృషి చేస్తానన్నారు.

**సైకిల్‌కు పవర్ ఇంజన్ బూస్ట్ పవన్ కల్యాణ్**

టిడిపి సైకిల్ గుర్తుకు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పవర్ ఇంజన్ బూస్ట్ తోడైందని, అందుకే ఎవరూ ఊహించని సీట్లు, మెజారిటీలను సాధించామని గంటా అన్నారు. జగన్ అరాచక పాలనను అంతమొదించాలన్న ఏకైక లక్ష్యంతో తన బలానికంటే తక్కువ సీట్లకు రాజీ పడి వంద శాతం సీట్లలో గెలిచి రికార్డు సృష్టించారని చెప్పారు. అరాచకం, విధ్వంసంతో అనుక్షణం భయపెట్టిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. వన్ టైం సీఎంగా చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో గంటా రవితేజ, టిడిపి పార్టీ ఇంచార్జీ కోరాడ రాజబాబు, గాడు వెంకటప్పడు, డి.ఎ.వి.రాజు, గోపీ రాజు, జనసేన నాయకుడు ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

**సింహాచలేశుని దర్శించుకున్న గంటా**

భీమిలి ఎమ్మెల్యేగా రికార్డు మెజారిటీ సాధించిన గంటా శ్రీనివాసరావు బుధవారం సింహాచలం శ్రీ నృసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ సంప్రదాయం ప్రకారం ఆయనకు దేవస్థానం వర్గాలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలని కోరుకున్నారు. వేదపండితులు గంటాకు ఆశీర్వచనం చేశారు.

## ఏపీ పీజీసెట్ 2024 హాల్‌టికెట్లు విడుదల

ప్రవేశ పరీక్షను విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ నిర్వహిస్తోంది. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు ఈ ప్రవేశ పరీక్షలు జరుగనున్నాయి. పీజీసెట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా మొత్తం 145కి పైగా పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. ఈ పరీక్షను ఆన్‌లైన్ (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నారు.

ఎంపీఈడీ మినహా మిగతా అందరికీ రాతపరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. యూనివర్సిటీల్లో అందుబాటులో ఉన్న సీట్లలో 85 శాతం సీట్లు స్థానిక విద్యార్థులకు మాత్రమే కేటాయిస్తారు. మిగిలిన 15 శాతం సీట్లను ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు కేటాయిస్తారు. పీజీసెట్ మూడు కేటగిరీల వారీగా నిర్వహిస్తున్నారు. మొత్తం 3 కేటగిరీలకు ప్రవేశ పరీక్ష ఉంటుంది. కేటగిరీ-1 పరీక్షలో ఆర్ట్స్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ కోర్సులు ఉంటాయి. కేటగిరీ-2 పరీక్షలో కామర్స్ అండ్ ఎడ్యుకేషన్ కోర్సు ఉంటుంది. కేటగిరీ-3 పరీక్షలో సైన్స్ సబ్జెక్టులకు పరీక్ష నిర్వహిస్తారు.

## అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందనలు

నివేదికల తయారీలో కింది స్థాయి సిబ్బంది కూడా ఉత్సాహంగా పని చేశారని, అలాగే ఫలితాల వెల్లడి రోజున మీడియా సెంటర్ ద్వారా సంబంధిత అధికారులు, సిబ్బంది విస్తృత సేవలందించారని.. మీడియాకు అవసరమైన సమాచారం, రిపోర్టులు నిర్ణీత సమయంలో అందజేశారని పేర్కొన్నారు.

జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించిందని ఈ ప్రకటన ద్వారా మీడియా ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రతువుకు అన్ని విధాలుగా సహకరించిన రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు, వెనకుండి నడిపించిన ఎన్నికల పరిశీలకులకు, ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందజేసిన జిల్లా రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఓటర్లు అత్యంత ఉత్సాహం ప్రదర్శించి తమ ఓటు హక్కును వినియోగించుకొని వారి బాధ్యతను నిర్వర్తించారని గుర్తు చేశారు.

ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి జిల్లా యంత్రాంగం పూర్తి పారదర్శక రీతిలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున ప్రకటనలో పేర్కొన్నారు.

## జగదాంబ జంక్షన్ క్లాక్ టవర్ పనులను పరిశీలించిన జివిఎంసి కమీషనర్

జంక్షన్ వద్ద వాహనాలు రాకపోకలకు ఎటువంటి ఆటకం కలగకుండా సర్కిల్ నిర్మాణం పనులు చేపట్టాలని, అలాగే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయడంతో పాటు కొత్త రోడ్డు జంక్షన్ వద్ద కల్వర్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజినీరు పి.వి.వి సత్యనారాయణ రాజును కమీషనర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ పివిడి ప్రసాద్ రావు, డిడిహెచ్ దామోదరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు సుబ్బారావు, సంతోషి, ఏఎంఒహెచ్ రాజేష్, ఏసిపి ఝాన్సీ, టిపిఓ వినయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం

కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

ఏపీలో ఎన్డీఏ కూటమి తిరుగులేని విజయం సాధించింది. వైసీపీకి కనీసం 20 సీట్లు కూడా దక్కకుండా కూటమి క్లీన్ స్వీప్ చేసింది. మెజార్టీ సర్వే సంస్థల అంచనాలను నిజం చేస్తూ కూటమి అధికారంలోకి వచ్చింది.

వైసీపీ,కూటమి మధ్య హోరాహోరీ పోరు జరుగు తుందని అంతా అనుకు న్నా... ఫలితాలు మాత్రం ఏకపక్షంగానే వచ్చాయి. వైసీపీ ప్రచా రంలో ఎంత ధీటుగా పోటీనిచ్చిందో ఆ స్థాయిలో ఫలితాలు రాబట్టడంలో చతికిల పడింది.

ఎన్డీఏ కూటమి ఘన విజ యంతో చంద్రబాబు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయ నున్నారు. అమరావతిలోనే చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని టీడీపీ శ్రేణులు చెబుతు న్నాయి.

ఇప్పటికే చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు కూడా ప్రారంభ మైనట్లు తెలుస్తోంది. ఈ నెల 9న విశాఖలో జగన్ ప్రమాణస్వీకారం అంటూ వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం చేయగా...ఇప్పుడు అదే తేదీన చంద్రబాబు ప్రమాణస్వీకారణానికి ముహూర్తం ఫిక్స్ అవడం చర్చనీయాంశంగా మారింది.

# విశాఖ సమాచారమ్

గురువారం 06-06-2024


## జగన్ ఓటమికి తొలి అడుగు అక్కడే - వైసీపీ ఓటమికి కారణాలివే..!!

జగన్ ఘోర పరాజయం పాలయ్యారు. కనీసం ప్రతిపక్ష హోదా దక్కటం గగనంగా మారింది. టీడీపీ కూటమి అంచనాలకు మించి విజయం సాధించింది. వైసీపీ ఓటమి కంటే ఆ పార్టీకి వచ్చిన సీట్లు అభిమానులను ఆవేదనకు గురి చేస్తున్నాయి. జగన్ పాలన పైన కొన్ని వర్గాల్లో వ్యతిరేకత ఉన్నట్లు గుర్తించినా అది ఈ స్థాయిలో ఉందని గుర్తించలేదు. అయితే..జగన్ ఓటమికి ఎక్కడ బీజం పడిందో విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

అసలు వైసీపీ ఓటమికి కారణాలు ఏంటనేది చర్చ మొదలైంది. ఎన్నికల ఫలితాలు జగన్ కు భారీ షాక్. జగన్ అధికారంలో వచ్చిన పలు నిర్ణయాలు ఈ భారీ ఓటమికి కారణాలుగా కనిపిస్తున్నాయి. మూడు రాజధానుల వ్యవహారం...ప్రజా వేదిక కూల్చివేతతో జగన్ పైన తొలి వ్యతిరేకత మొదలైంది. ఎక్కడా పాలనా పరమైన అంశాలు...డెవలప్ మెంట్ గురించి ప్రస్తావన చేయలేదు.

తాను డెవలప్ చేసిన పోర్టులు, నాడు -నేడు సంస్కరణల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోయారు. ఇక...గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు నియోజకవర్గాల్లోనూ వైసీపీ ఓటమి పాలైంది. ఆ సమయంలోనూ ప్రజల్లో తన పాలన పైన ఎలాంటి అభిప్రాయం ఉందనే సమీక్ష జగన్ చేసుకోలేదు. పూర్తిగా సంక్షేమ లబ్ధిదారులే తనను గెలిపిస్తారనే అతి విశ్వాసంతో కనిపించారు. ఆ గ్రాడ్యుయేట్ ఓటర్లు అసలు మా బటన్ బ్యాచ్ కాదంటూ సజ్జల వంటి వారు చేసిన వ్యాఖ్యలు వారిని మరింత దూరం చేసాయి. వై.ఎస్. జగన్ కొంప ముంచిన ఆ ఒక్క నిర్ణయం?

ఊహించని తీర్పు జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత పనిచేసే కార్యకర్తలు, నేతలను దూరం పెట్టడమే కారణంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2019కి ముందు తర్వాత వైసీపీలో విజయసాయిరెడ్డి లాంటి బలమైన వైసీపీ వాదులను నమ్మి ముందుకెళ్లిన జగన్ విజయం సాధించారు. కానీ 2019 తర్వాత వారిని దూరం పెట్టి చెవిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వారిని నమ్మి ముందుకెళ్లారు. బలంగా పనిచేసే వైసీపీ కార్యకర్తలను దూరం పెట్టారు.

వైసీపీ ఓటమికి లిక్కర్ పాలసీ కొంప ముంచింది. నాసిరకం మద్యంపై ఎంతో వ్యతిరేకత ఓట్ల రూపంలో వైసీపీ ఓటమికి దారి తీసింది. పలు నియోజకవర్గాల్లో నేతలు.. కొందరు పోలీసు అధికారుల తీరు. సోషల్ మీడియా పోస్టింగ్స్ పైన కఠిన వైఖరి సామన్య ప్రజలకు రుచించలేదు. విశాఖలో భూ కబ్జాలు, దారి తప్పిన లా అండ్ ఆర్డర్ ప్రభుత్వ ఇమేజ్ ను దెబ్బ తీసాయి.

నిర్లక్ష్యం...అతి విశ్వాసం అటు చంద్రబాబు మూడు పార్టీల కూటమిగా ముందుకొచ్చినా బెదరని జగన్... తొలి నుంచి ఆత్మవిశ్వాసంతో కనిపించినా...ప్రచారం సమయంలో అతి విశ్వాసం కనిపించింది. చంద్రబాబు ప్రచారం చేసిన లాండ్ టైటిల్ యాక్ట్, జగన్ ఫొటోలతో పత్రాలు వంటి వాటి పైన అనుమానాలు క్లియర్ చేయటంలో పార్టీ విఫలమైంది.

పార్టీ కేడర్ కంటే వాలంటీర్ల వ్యవస్థ తో ఎలక్షనీరింగ్ చేసారు.

ఎన్నికల ముందు వేమిరెడ్డి, లావు, పార్థసారధి వంటి వారు పార్టీ వీడుతున్నా...వారిని వారించే ప్రయత్నం చేయలేదు. ఉద్యోగుల్లో ఆగ్రహం ఉందని గుర్తించినా నేరుగా వారితో సమావేశం కూడా ఏర్పాటు చేయలేదు. సజ్జల వంటి వారితో చర్చలు ఉద్యోగులకు నచ్చేలేదు.

కనీసం ఐఆర్ లాంటి ప్రకటన చేయలేదు. కొన్ని వర్గాల కోసం కొన్ని వర్గాల ప్రజలను దూరం చేసుకున్నారు. అతివిశ్వాసంతో.. సాహసోపేత నిర్ణయాలుగా భావిస్తూ దుస్సాహసం చేసిన జగన్ కు ప్రజలు ఊహించని తీర్పు ఇచ్చారు. వైఎస్ జగన్ కొంప ముంచిన ఆ ఒక్క నిర్ణయం? జగన్ హయాంలో ఆ అవమానాలే చంద్రబాబుకు అధికారం తెచ్చిపెట్టాయా? బాబు శపథం నెరవేరినట్టే!

# దుర్మార్గ పాలన నుంచి రాష్ట్రం విముక్తి పొందింది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దుర్మార్గపాలన నుంచి రాష్ట్రం విముక్తి పొందిందని తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నజీర్ ఆనందంగా చెప్పారు.ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం, జనసేన,బీజేపీ కూటమి రికార్డు స్థాయిలో విజయం వైపు దూసుకుపోవడంపై నజీర్ స్పందిస్తూ మంచి జరిగితేనే ఓటు వేయమని అడిగిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు సరైన రీతిలో బదులిచ్చారన్నారు. అన్నివర్గాల ప్రజలను రాక్షసంగా హింసించిన జగన్ కు ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమన్నారు. విశాఖ రాజధాని కి ఉత్తరాంధ్ర ప్రజలెవ్వరూ సమ్మతంగా లేరని తేలిపోయిందన్నారు. ప్రజావేదిక విధ్వంసం తో పాలన మొదలుపెట్టిన జగన్మోహన్ రెడ్డి కి ప్రజలు తమ ఓట్లతో వైసీపీ పార్టీని విధ్వంసం చేశారన్నారు.ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన రాష్ట్రాన్ని చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. ప్రజలు విజ్ఞులని, సరైన తీర్పు ఇచ్చి టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి విజయానికి సహకరించిన అందరికీ నజీర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదంలో పర్యావరణం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) అనేది మన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్త అవగాహన, కార్యాచరణను ప్రోత్సహించడానికి ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన రోజు. ప్రపంచ పర్యావరణ దినో త్సవం సానుకూల మార్పును ప్రేరేపించడానికి ప్రపంచ వేదిక. 150 కంటే ఎక్కువ దేశాల నుండి ప్రజలు ఈ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ దినోత్సవంలో పాల్గొంటారు. పర్యావరణ రక్షణ చర్యలు చేపట్టడానికి, మరింత స్థిరమైన ప్రపంచాన్ని ఏర్పరచడానికి ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు జరుపుకునే కార్యక్రమం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణంపై దృష్టి సారించిన అతి పెద్ద అంతర్జాతీయ కార్యక్రమం.

ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రచారం ''లిమన భూమి''లి అనే నినాదంతో%భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి, పద్ధతులపై దృష్టి సారిస్తుంది. మన భవిష్యత్తు, మన తరం, భూమి పునరుద్ధరణ ప్రధానాంశాలు. సౌదీ అరేబియా 2024 ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రపంచ వేడుకలను నిర్వహించనుంది.

వాతావరణ మార్పు, పర్యావరణ వ్యవస్థ నష్టం, భూమి ఎడారీకరణ వంటి తీవ్రమైన పరిణామాలతో మానవ-ప్రేరిత పర్యావరణ నష్టం పెరుగుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడం, భూమి మరియు ప్రకృతిని వాటి సహజ స్థితికి పునరుద్ధరించడం ప్రస్తుత తరంగా మన కర్తవ్యం. ఉత్పాదక భూమిని రక్షించడానికి, పునరుద్ధరించడానికి జీవనోపాధిని పెంచడానికి, ఆహార భద్రతకు మద్దతు ఇవ్వడానికి, పెంచడానికి నిర్దేశించబడింది. మన భూమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఎడారీకరణ, భూమి క్షీణత, కరువు అనేది మన కాలంలోని అత్యంత ముఖ్యమైన పర్యావరణ సవాళ్లలో ఒకటి.

మన దేశంలో కూడా "మన భూమి" అనే నినాదంతో భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తిపై దృష్టి సారించాలి. ప్రభుత్వాలు ఆ వైపు కార్యాచరణను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలి. పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు, సైన్సు సంస్థలు ప్రచారం విస్తృతంగా నిర్వహించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా యువతను ఈ కార్యక్రమాల్లో ఇముడ్చుకుని కలసి పనిచేయాలి. అంతర్జాతీయ నిబంధనలు ప్రభుత్వాలు పాటించేలా ప్రజా ఉద్యమం దిశా నిర్దేశం చేయాలి. అన్ని పర్యావరణ పరిరక్షణ సంస్థలు, వ్యక్తులు ఒక ఉద్యమంలా ఐక్యంగా పనిచేయాలి.

లైన్ పేర్ల భాస్కరరావు ఫౌండర్ సెక్రెటరీ స్మార్ట్ సిటీ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ విశాఖపట్నం

ఈ కార్యక్రమం పాల్గొన్నవారు ప్రభుత్వ మత్యకార పాఠశాల హెచ్ఎం సత్యవేణి, గాయత్రి కొంతమంది ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ మెంబర్స్.

# రాష్ట్ర చరిత్ర లోనే మర్చిపోలేని విజయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర చరిత్ర లోనే మర్చిపోలేని విజయం అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ అన్నారు బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర చరిత్ర లో కనివిని ఎరుగని రీతిలో కూటమి కి పట్టం కట్టారు. వైసిపి నాయకులకు ఏం జరిగిందో అర్థంకాక ఏడుపు ముఖం పెట్టు కున్నారని అన్నారు.

**కూటమి 56.99 శాతం తో 164 సీట్లు కైవసం చేసుకున్నాము**

ఐదేళ్ళ వైసిపి పాలన వ్యతిరేకిస్తూ, కూటమి కి భారీ మెజారిటీ ఇచ్చారు అని అన్నారు. ఎప్పుడు బటన్ నొక్కడం తప్ప ఏం చేశారో చెప్పలేదు ప్రజలను నానా ఇబ్బందులు పెట్టారు.

వైసిపి పాలనలో ఉత్తరాంధ్ర వెనుక బడింది. వెనుక బడిన ప్రాంతలకు ఈచ్చిన సొమ్ములు కూడా వాడేశారు అని ఆవేదన వెలిబుచ్చారు అందుకే ప్రజలు ఈ వి ఏం మిషన్స్ లో ఇన్ని ఓట్లు ఇచ్చారు అని అన్నారు చంద్రబాబు నాయుడు విశాఖ కు ఐటి కంపెనీ లు తేస్తే వాటిని తరిమేశారు అని తెలిపారు. ఇప్పటి నుండి సుస్థిర పాలన దిశగా మన రాష్ట్రం అడుగులు వేస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు శాసనమండలి సభ్యులు డాక్టర్ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారు. ఈ తీర్పు దేశానికి ఒక రిఫరెన్స్ ప్రతి రాజకీయ నాయకుడు ఒక పాఠం గా తీసుకోవాలి అని అన్నారు.

దక్షిణ భారత దేశంలో ఆంధ్రులు విజ్ఞులు వారు ఏ సమయంలో ఏ నిర్ణయాలు తీసుకోవాలో వారికి బాగా తెలుసు అని అన్నారు . హుదు హుద్ తుఫాన్ సమయంలో ఇక్కడే ఉండి, చంద్రబాబు చేసిన సేవను విశాఖ ప్రజలు మర్చిపోలేదు అని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలి, తాగునీటి ప్రాజెక్టులు పడకేసాయి ఇవన్నీ కూడా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే రాష్ట్రానికి పోయిన పరువు, బ్రాండ్ మళ్ళీ తిరిగి తీసుకొస్తారు అని పేర్కొన్నారు సమావేశంలో సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గొంపా సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కిరెడ్డి జగదీష్ పాడుగు కుమార్ పాల్గొన్నారు.

# డైట్ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధ వారం కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమం లో భాగంగా ప్రాణ వాయువును ఉత్పత్తి చేసే మొక్కలు, ఆరోగ్యానికి మేలు చేసే ఔషధ మొక్కలను కళాశాల ఆవరణములో నాటారు.యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. ,రాష్ట్ర ప్రభుత్వం, నుండి అందిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. నిత్యం సేవ కార్యక్రమాలలో ముందుండే డైట్ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు 35 విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఒక మొక్కనైన నాటి పర్యావరణనానికి మేలు చేస్తూ , భావితరాలకు స్ఫూర్తి నిచ్చే విధంగా ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ , డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఈశ్వరరావు ,విభాగాధిపతులు, ఎన్ఎస్ ఎస్ అధ్యాపక మరియు విద్యార్థి కోఆర్డినేటర్స్ తెలిపారు.వాతావరణ కాలుష్యం నివారణలో మనవంతు భాద్యతగా మొక్కలునాటి వాటి యొక్క సంరక్షణ బాధ్యతలు కూడా నిర్వర్తించాలని ,తద్వారా ఒక సామజిక భాద్యతను తీసుకుని జాగృతికి మేలు జరిగేలా చూడాలని,ప్రిన్సిపాల్ డాక్టర్ వైకుంఠ రావు అన్నారు.

ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ శ్రీ బి సుధీర్ కుమార్, విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతూ మొక్కలు నాటడంవల్ల కలుగు ఉపయోగాల గురించి వివరించారు.ఈ కారక్రమం లో వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు, విద్యాని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న సీఎం రమేష్ దంపతులు!



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేలుపు అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారిని బుధవారం సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటు సభ్యునిగా సీఎం రమేష్ ఘనవిజయం సాధించిన సందర్భంగా శ్రీ నూకాంబిక అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయానికి వచ్చిన ఆయనకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం అనంతరం శాలువ మరియు జ్ఞాపకతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారి ప్రసాద్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోనే ఉంటా : మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికలలో ఫలితాలు ఎలా వచ్చినా విశాఖ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని పార్లమెంటు మాజీ సభ్యులు డాక్టర్ శ్రీమతి బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు.బుధవారం ఆమె ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలలో వైసీపీ పార్టీ కి మద్దతు ఇచ్చిన ప్రజలకు, గత మూడు నెలలుగా ఎన్నికల కోసం కష్టపడిన కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

గెలుపు ఓటములు ఒకేలా తీసుకొని ప్రజా సేవకు అంకితం కావడం గత రెండున్నర దశాబ్దాలుగా సహజంగానే తీసుకుంటున్నామని ఇక నుంచి కూడా ప్రజా సేవకు ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఆమె అన్నారు. ఎన్నికలలో విజయం సాధించిన వారికి ఆమె శుభాకాంక్షలు తెలియపరిచారు. ప్రజా సంక్షేమ, అభివృద్ధికి తమ నిర్మాణాత్మక సహకారం ఎల్ల వేళలా ఉంటుందని ఝాన్సీ లక్ష్మి తెలిపారు.

పార్టీ కార్యకర్తలు నిరాశ పడకుండా ఇదివరకు లాగానే ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఝాన్సీ లక్ష్మి తెలిపారు.

మన బ్రాహ్మణ మహిళా లోకం మాధవికి విజయ నగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గము నుంచి జన సేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి 39829 ఓట్ల మెజార్టీతో గెలిచినమన బ్రాహ్మణ సోదరికి శుభాకాంక్షలు.
విశాఖపట్నం,(విశాఖ సమాచారమ్)



## గ్రీన్ క్లబ్ అనకాపల్లి ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా గ్రీన్ క్లబ్ అనకాపల్లి ఆధ్వర్యంలో శ్రీ గౌరీ గ్రంధాలయ సహకారంతో పర్యావరణ పరిరక్షణ అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ గ్రంథాలయం హాలులో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయం ఆవరణలోమొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అనకాపల్లి జిల్లా డిప్యూటీ డి.ఇ.ఓ పి అప్పారావు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్రాంత డి.ఎఫ్.ఓ. జానకి రావు , అనకాపల్లి జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు , ఉపాధ్యక్షులు నూకరాజు , గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ , మల్ల బాపు నాయుడు గ్రీన్ క్లబ్ అనకాపల్లి వ్యవస్థాపకులు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరంతో బాధ పడుతుంటే తీసుకోవాలసిన ఆహారాలు



ప్రస్తుతం చాలా మంది డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నారు. డెంగ్యూ జ్వరం దోమల ద్వారా వ్యాపిస్తుంది. భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో, పిల్లల నుండి పెద్దల వరకు ఈ డెంగ్యూ బారిన పడి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.

చికిత్స చేయకుండా వదిలేస్తే, డెంగ్యూ జ్వరం తీవ్రమౌతుంది మరియు ప్రాణాంతకం కూడా కావచ్చు. డెంగ్యూ జ్వరం ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని తగ్గిస్తుంది మరియు ఎర్ర రక్త కణాలను వేగంగా నాశనం చేస్తుంది.

ఫలితంగా శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను చేరవేసే ప్రొటీన్ అయిన హిమోగ్లోబిన్ బాగా తగ్గిపోయి హిమోగ్లోబిన్ లోపం ఏర్పడి రక్తహీనతకు కారణమవుతుంది. డెంగ్యూ వ్యాధిగ్రస్తులు రక్త హీనతకు గురైతే, పరిస్థితి మరింత దిగజారుతుంది.

కాబట్టి డెంగ్యూ జ్వరంతో బాధపడేవారు శరీరంలో హిమోగ్లోబిన్ పరిమాణం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకోసం కొన్ని ఆహారాలు తీసుకోవాలి. ఈ విధంగా సేవించినప్పుడు, ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గదు మరియు డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. అలాంటి ఆహారాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.

**1. ఐరన్ రిచ్ ఫుడ్స్**: డెంగ్యూ జ్వర పీడితులు ముందుగా ఐరన్ అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలను తీసుకోవాలి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఇనుము చాలా ముఖ్యమైన పోషకం. మాంసం, చేపలు, బీన్స్, ఆకుకూరలు, పప్పులు, ఖర్జూరం మొదలైన వాటిలో ఈ ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ రకమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

**2. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు**: విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఆహారాలు డెంగ్యూ నుండి త్వరగా బయటపడటానికి సహాయపడతాయి. ఎందుకంటే విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్లను వేగంగా ఎదుర్కోవడానికి కూడా సహాయపడుతుంది. కాబట్టి విటమిన్ సి పుష్కలంగా ఉండే సిట్రస్ ఫ్రూట్స్, కివీ, బెర్రీలు, బ్రకోలీ, టొమాటోలు మొదలైన వాటిని ఎక్కువగా తీసుకోవాలి.

**3. ఫోలేట్ అధికంగా ఉండే ఆహారాలు**: ఫోలేట్ డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. ఇది కూడా విటమిన్ ఫోలేట్ ఎర్ర రక్త కణాలు మరియు తెల్ల రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకం.

అదనంగా, ఫోలేట్ రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది మరియు వేగంగా నయం చేయడంలో సహాయపడుతుంది. ఈ ఫోలేట్ పోషకం ఆకుకూరలు, బీన్స్ మరియు చిక్కుళ్ళలో కనిపిస్తుంది. కాబట్టి డెంగ్యూ వ్యాధిగ్రస్తులు ఈ రకమైన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి.

**4. విటమిన్ 12 ఆహారాలు** : డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి విటమిన్ బి 12 సమృద్ధిగా ఉండే ఆహారాలు ముఖ్యమైన పోషకాలు. ఇది సంశ్లేషణ, ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మరియు నరాల పనితీరులో కూడా సహాయపడుతుంది.

ఈ విటమిన్ బి12 పోషకం మాంసం, పౌల్ట్రీ, చేపలు మరియు పాల ఉత్పత్తులలో లభిస్తుంది. కాబట్టి డెంగ్యూ జ్వరంతో బాధపడేవారు త్వరగా కోలుకోవడానికి రోజూ ఈ రకమైన ఆహారం తీసుకోవాలి.

**5. ప్రోటీన్ ఆహారాలు** : కండరాల బలం మరియు పెరుగుదలకు ప్రోటీన్ చాలా ముఖ్యమైన పోషకం అని మనందరికీ తెలుసు. డెంగ్యూ జ్వరం సోకితే కండరాల కణజాలం బాగా దెబ్బతింటుంది. అందువల్ల, కండరాల కణజాలంలో గాయాలను సరిచేయడానికి మరియు దాని బలాన్ని కాపాడుకోవడానికి ప్రోటీన్ చాలా అవసరం.

అదనంగా, ప్రోటీన్ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. కాబట్టి మాంసాహారం, చికెన్, చేపలు, గుడ్లు, పాల ఉత్పత్తులు, బీన్స్, పప్పులు, నట్స్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకుంటే డెంగ్యూ నుంచి త్వరగా కోలుకోవచ్చు.

**6. తృణధాన్యాలు** : డెంగ్యూ జ్వరం నుండి త్వరగా కోలుకోవడానికి తినవలసిన మరో ముఖ్యమైన ఆహారం తృణధాన్యాలు. ఈ తృణధాన్యాలు ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు మరియు కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి.

ఇందులోని పీచు మంచి జీర్ణక్రియకు సహాయపడుతుంది మరియు కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు శరీరానికి శక్తిని ఎక్కువ కాలం నిలబెట్టడానికి సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే విటమిన్లు, మినరల్స్ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కాబట్టి డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నప్పుడు, చేతితో వండిన అన్నం, మిల్లెట్, ఓట్స్, తృణధాన్యాల రొట్టె మొదలైన వాటిని ఆహారంలో చేర్చుకోండి.

# థైరాయిడ్ సమస్యకు పరిష్కారముందా



ఆధునిక జీవన విధానంలో ఎదురయ్యే వివిధ రకాల సమస్యల్లో అతి ముఖ్యమైంది థైరాయిడ్. థైరాయిడ్ కారణంగా చాలారకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. ఎందుకంటే శరీరంలోని వివిధ రకాల పనుల్ని నియంత్రించేది థైరాయిడ్ నే. అందుకే థైరాయడ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

మనిషి శరీరంలో అంతర్గతంగా ఏదైనా సమస్య తలెత్తిందంటే అది ఏదో ఒక రూపంలో బయటపడుతుంటుంది. అంటే తరచూ మనకు ఎదురయ్యే జ్వరాలు, వివిధ రకాల నొప్పులు, అలసట, నీరసం వంటివి సాధారణంగా వచ్చేవి కావు. శరీరంలో అంతర్గతంగా సమస్య తలెత్తితే కన్పించే లక్షణాలే. ఆ లక్షణాల్ని బట్టి సమస్య ఏంటనేది గుర్తించగలిగితే సకాలంలో చికిత్స సాధ్యమౌతుంది. అదే విధంగా థైరాయిడ్ సమస్యను కూడా సకాలంలో గుర్తించగలగాలి. థైరాయిడ్ అనేది ఓ గ్రంధి. మనిషి శరీరంలో మెడ భాగంలో లోపల సీతాకోకచిలుక ఆకారంలో ఉంటుంది. మనిషి శరీరానికి అవసరమైన హార్మోన్ల విడుదల ఈ గ్రంథి చేసే పని. ఈ గ్రంథిలో సమస్య ఏర్పడితే హార్మోన్ల విడుదలపై ప్రభావం పడి..వివిధ రకాల సమస్యలు ఏర్పడతాయి.

సాధారణంగా థైరాయిడ్ సమస్య ఉంటే శరీరం పనితీరు కూడా ప్రభావితమౌతుంది. ఆహారపు అలవాట్లను క్రమబద్ధీకరించుకుంటే థైరాయిడ్ గ్రంథిలో తలెత్తే సమస్యను సరిచేయవచ్చు. అంటే థైరాయిడ్ సమస్యను దూరం చేయవచ్చు. థైరాయిడ్ సమస్య నుంచి గట్టెక్కేందుకు ఏయే పదార్థాలు తీసుకోవాలో, ఏవి తీసుకోకూడదో తెలుసుకుందాం..

**యాపిల్‌లో ఉండే పేక్టిన్ అనే ఫైబర్** థైరాయిడ్ హార్మోన్‌ను సమతుల్యం చేయడంలో దోహదపడుతుంది. రోజూ యాపిల్ తినడం వల్ల థైరాయిడ్ సమస్య తగ్గుతుంది. థైరాయిడ్ సమస్యకు చెక్ చెప్పాలంటే మరో అద్భుతమైన ఆహారం బ్రౌన్ రైస్. ఇందులో ఆరోగ్యానికి అవసరమైన సెలేనియం, జింక్, ఐరన్ పుష్కలంగా ఉంటాయి.

డ్రై ఫ్రూట్స్ కూడా థైరాయిడ్ సమస్యకు మంచి పరిష్కారం. బాదం, వాల్ నట్స్, బ్రెజిల్ నట్స్ వంటివి వారంలో కనీసం 4-5 సార్లు తీసుకుంటే థైరాయిడ్ వంటి సమస్యల్ని దూరం చేయవచ్చు. పెరుగులో ఉండే ప్రో బయోటిక్స్ ప్రేవుల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అదే సమయంలో థైరాయిడ్ సమస్యను నియంత్రించడంలో ఉపయోగపడతాయి.

**ఏవి తినకూడదు** : కాలిఫ్లవర్, బ్రోకలి, అరటి వంటి క్రూసిఫెరోస్ కూరగాయలకు థైరాయిడ్ రోగులు దూరంగా ఉండాలి. ఇవి థైరాయిడ్ సమస్యను మరింత పెంచుతాయి. అందుకే మీ డైట్‌లో ఇవి లేకుండా చూసుకోవాలి. గ్లూటెన్ అనేది థైరాయిడ్ సమస్యను పెంచుతుంది. అందుకే గ్లూటెన్ ఉండే పదార్థాలను డైట్‌కు దూరంగా ఉంచడం మంచిది. రోజూ నిర్ణీత సమయంలో వ్యాయామం చేయడమే కాకుండా ఒత్తిడి లేని జీవనశైలిని అలవర్చుకోవాలి.

# ఈ ఆకులు మీ డైట్‌లో చేర్చుకుంటే బీపీ కంట్రోల్‌లో ఉంటుంది



చామదుంపను చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. ఈ దుంపతో పులుసు, వేపుడు, కూర చేసుకుని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. చామదుంప టేస్ట్‌గా ఉండటమే కాదు.. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. చామాకులు కూడా చామదుంపకు ఏమాత్రం తీసిపోవని నిపుణులు అంటున్నారు. ఈ ఆకులలో విటమిన్లు ఎ, సి, బి- కాంప్లెక్స్, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, ఒమేగా-3- ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పెద్ద.. పెద్ద ఆకులలో బీటా కెరోటిన్, ఫ్లేవనాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. చామాకులతోనూ చాలా రకాల వంటలు తయారు చేయవచ్చు. చామాకు బడీలు, పొట్లాలు.. ఇలా రకరకాల చేస్తూ ఉంటారు. చామాకు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంచుతుంది..** హైపర్‌టెన్షన్ పేషెంట్స్ చామాకులు తింటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకుల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు ఉంటాయి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి. హై బీపీ ఉన్నవారు తప్పనిసరిగా వారి డైట్‌లో చామాకులను చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.?

**రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది..** అనారోగ్యాలతో పోరాడటానికి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందడానికి రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా ఉండటం చాలా ముఖ్యం. చామాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి పోరాడుతుంది. చామాకు ఆహారంలో చేర్చుకుంటే.. అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.

**చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది..** చామాకులలో పోషకాలు నిండి ఉంటాయి. వీటిలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. అదేవిధంగా ఫైబర్, మెథియోనిన్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి.

**కళ్లకు మంచిది..** చామాకుల్లో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది, దృష్టిని మెరుగుపరుస్తుంది. మీ డైట్‌లో ఈ ఆకుల చేర్చుకుంటే.. మయోపియా, కంటిశుక్లం వంటి కంటి సమస్యలను నివారించవచ్చు.

**బరువు తగ్గుతారు..** చామాకులు బరువు తగ్గడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. చామాకులల్లో అధిక మొత్తంలో ప్రొటీన్, తక్కువ మొత్తంలో కొవ్వు ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఆహారంలో కచ్చితంగా ఈ ఆకులు చేర్చుకోండి. చామాకుల్లో కాల్షియం, పొటాషియం కూడా అధికంగా ఉంటాయి. కాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా ఉంటుతుంది, పొటాషియం గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది.

**ఎర్ర రక్తకణాల ఏర్పాటుకు సహాయపడుతుంది..** అనిమియాతో బాధపడే వ్యక్తులకు ఈ ఆకులు ఔషధంతో సమానం. చామాకుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది, ఇది ఎర్ర రక్త కణాలు ఏర్పడటానికి సహాయపడుతుంది.

# మధుమేహం బాధితులకు ఈ నాలుగు విషపూరితం



డయాబెటిస్‌లో ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఆహారాన్ని నియంత్రించుకోకపోతే, రక్తంలో చక్కెర స్థాయి ఆకాశానికి చేరుకుంటుంది. రక్తంలో చక్కెర పెరుగుదల అనేది ఇన్సులిన్ తక్కువ ఉత్పత్తికి కారణమయ్యే వ్యాధి. ప్యాంక్రియాస్ శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి చేసే ఒక అవయవం. ప్యాంక్రియాస్ కడుపు ఎడమ వైపున ఉంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే జీర్ణ ఎంజైములు , హార్మోన్లను విడుదల చేస్తుంది.

మధుమేహం అదుపులో ఉండాలంటే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ఆహారంలో, మనం తినేటప్పుడు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకునే వాటిపై శ్రద్ధ చూపుతాము, అయితే తిన్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచే ఆహారాలను పూర్తిగా విస్మరిస్తాము.

డయాబెటిస్ కోచ్ డాక్టర్లు అందించిన సమాచారంతో.. కూరగాయల వినియోగం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, అయితే కొన్ని కూరగాయలు బ్లడ్ షుగర్ రోగులకు కాదని అన్నారు. కొన్ని కూరగాయలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర వ్యాధిగ్రస్తుల షుగర్ వేగంగా పెరుగుతుంది, కాబట్టి వాటిని నివారించడం చాలా ముఖ్యం. మధుమేహం నియంత్రణలో ఉండాలంటే ఏ కూరగాయలకు దూరంగా ఉండాలో నిపుణుల ద్వారా తెలుసుకుందాం.

**బంగాళదుంపలకు దూరంగా ఉండండి:** రక్తంలో చక్కెర ఎక్కువగా ఉంటే, మధుమేహ రోగులు బంగాళాదుంపలను తినకూడదు. బంగాళదుంపల గ్లైసెమిక్ సూచిక 70 నుండి 90 మధ్య ఉంటుంది, ఇది చాలా ఎక్కువ. ఇది రక్తంలో చక్కెరను పెంచడంలో ప్రభావవంతమైన కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటుంది. 100 గ్రాముల బంగాళాదుంపలో 30 గ్రాముల కార్బోహైడ్రేట్, 2 గ్రాముల ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. మీరు బంగాళాదుంపలను ఏ విధంగా తీసుకున్నా, మీ రక్తంలో చక్కెర ఖచ్చితంగా పెరుగుతుంది.

**కూరగాయల రసం మానుకోండి:** కొంతమంది కూరగాయల రసం తీసుకుంటారు. మీరు క్యారెట్ జ్యూస్ తాగితే మీ అలవాటు మార్చుకోండి. క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయని మీకు తెలుసు. ఈ జ్యూస్‌లలో ఫైబర్ ఉండదు, కాబట్టి వీటిని తీసుకోవడం వల్ల మీ బ్లడ్ షుగర్ వేగంగా పెరుగుతుంది.

**మొక్కజొన్నను అస్సలు తినకండి:** మొక్కజొన్న అని కూడా పిలుస్తాము. మొక్కజొన్న గ్లైసెమిక్ సూచిక 55, ఇది మీడియం కేటగిరీలో వస్తుంది, అయితే ఇందులో అధిక కార్బోహైడ్రేట్ కంటెంట్ ఉంటుంది. రక్తంలో చక్కెర ఎక్కువగా ఉన్నవారు మొక్కజొన్నను నిర్లక్ష్యం చేయాలి. దీన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది.

**యాలకులు నివారించండి..** పండ్ల చాట్ రూపంలో తీసుకుంటారు. యాలకులు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. యాలకులు గ్లైసెమిక్ ఇండెక్స్ సుమారు 65, కార్బోహైడ్రేట్లలో సమృద్ధిగా ఉంటుంది, ఇది వేగంగా చక్కెర వచ్చేలా చేస్తుంది.

# ప్రతి రోజూ ఉదయాన్నే ఈ యోగాసనాలు చేస్తే చాలు



అయితే జీవనశైలి, ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు చేసుకుంటే గుండెను కాపాడుకోవచ్చు. ఇలా చేయడం వల్ల శరీర ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. ఇందులో భాగంగానే ప్రతి రోజూ కొన్ని రకాల యోగాసనాలు చేయాలి. ఆయా ఆసనాల కారణంగా గుండె పనితీరు మెరుగుపడి, ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. ఇంతకీ ఆ ఆసనాలు ఏమిటంటే..?

**భుజంగాసనం:** గుండె ఆరోగ్యాన్ని కాపాడే ఆసనాల్లో భుజంగాసనం ప్రముఖమైనది. దీన్ని కోబ్రా భంగిమ అని కూడా అంటారు. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉండటమే కాక శరీరంలో ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. ఇంకా వెన్నునొప్పి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

**తడసనా:** ప్రతిరోజూ ఉదయం తడసనా చేయడం వల్ల మీ హృదయ స్పందన మెరుగుపడుతుంది, అలాగే రక్తపోటు కూడా నియంత్రణలో ఉంటుంది. ఈ యోగాసనం గుండె వైఫల్యంతో బాధపడే వారి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**వృక్షాసనం:** ఉదయం లేవగానే వృక్షాసనం వేయడం వల్ల మన శరీరానికి స్థిరత్వం, సమతుల్యత లభిస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉండటమే కాకుండా శరీరానికి మరెన్నో ప్రయోజనాలు కలుగుతాయి.

**వీరభద్రాసనం**: గుండెకు మేలు చేసే మరో ఆసనం వీరభద్రాసనం. దీనిని యోధుల భంగిమ అని కూడా అంటారు. ఈ ఆసనం చేస్తున్నప్పుడు, కాళ్ల మధ్య ఖాళీని ఏర్పరుచుకుంటూ నేలపై నిలబడి యోగా చేస్తారు. ఈ యోగాసనం గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో చాలా సహాయపడుతుంది.

# ప్రతి రోజు ఉదయం నానబెట్టిన వేరుశెనగలు తినండి



మీ రోజు మొలకలు లేదా మరేదైనా పోషకమైన ఆహారంతో ప్రారంభమైతే, నానబెట్టిన వేరుశెనగలను అందులో చేర్చండి. చాలా మంది ఉదయం ప్రారంభంలో నానబెట్టిన బాదం, ఎండుద్రాక్ష లేదా అత్తి పండ్లను కూడా చేర్చుకుంటారు. నానబెట్టిన వేరుశెనగలో ఇలాంటి ఎన్నో పోషక గుణాలు కూడా ఉన్నాయి. సరైన సమయంలో, సరైన పరిమాణంలో తినడం ద్వారా, మీరు అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వేరుశెనగ ఫైబర్ అధికంగా ఉండే ఆహారం. దీన్ని తినడం వల్ల జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. వేరుశెనగలను నానబెట్టడం ద్వారా, వాటి పై తొక్క కూడా నీటిని బాగా పీల్చుకుంటుంది. ఈ తొక్క సరైన రక్త ప్రసరణను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఈ తొక్క వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. దీని కారణంగా, శరీరం జీవక్రియ రేటు కూడా చాలా బాగా ఉంటుంది.

**వెన్నునొప్పి నుండి ఉపశమనం..** వెన్నునొప్పితో బాధపడేవారు నానబెట్టిన శనగపప్పును బెల్లం కలిపి తినాలి. ఇది రోజంతా కూర్చోవడం వల్ల వచ్చే వెన్నునొప్పి నుండి ఉపశమనం పొందుతుంది.

**జ్ఞాపకశక్తి, కళ్ళు కోసం:** తడి వేరుశెనగ జ్ఞాపకశక్తిని కూడా మెరుగుపరుస్తుంది. ఇది కాకుండా, కంటి చూపు బలహీనంగా ఉన్నవారు లేదా వారి కళ్లపై ఎక్కువ ఒత్తిడి ఉన్నవారు కూడా నానబెట్టిన వేరుశెనగలను మంచి పరిమాణంలో తినాలి. ఈ వేరుశెనగ జ్ఞాపకశక్తిని బలపరుస్తుంది. దృష్టిని క్లియర్ చేస్తుంది.

**దగ్గులో కూడా మేలు..** ఈ రోజుల్లో, వైరల్ సమస్యల వల్ల వచ్చే దగ్గు మిమ్మల్ని చాలా కాలం పాటు ఇబ్బంది పెడుతోంది. ఈ దగ్గు నుంచి ఉపశమనం పొందాలంటే తడి వేరుశెనగ తినాలి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్ఫెక్షన్ త్వరగా నయమవుతుంది.

**గ్యాస్ లేదా అమ్లత్వం విషయంలో..** ఎసిడిటీ, గ్యాస్‌తో బాధపడేవారు నానబెట్టిన వేరుశెనగను తింటే ఉపశమనం లభిస్తుంది. ఈ వేరుశెనగలో మాంగనీస్, కాపర్, పొటాషియం, ఐరన్, కాల్షియం, సెలీనియం కూడా పుష్కలంగా ఉన్నాయి. ఖాళీ కడుపుతో తింటే గ్యాస్ నుంచి ఉపశమనం పొందవచ్చు.

# బక్కపలచగా వున్నవారు పాలలో తేనె వేసుకుని సేవిస్తే?




తేనె. తేనె తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఐతే చాలామంది తేనెను తీసుకుంటారు కానీ దాన్ని ఎలా వుపయోగించాలో తెలియదు. తేనెను తీసుకోవడానికి సరైన మార్గం ఏమిటో తెలుసుకుందాము. తేనెను సేవించడానికి ఉత్తమ సమయం ఉదయం వేళ. అలసటగా అనిపించినప్పుడల్లా తేనెను సేవించవచ్చు. ఐతే మోతాదుకి మించి సేవించరాదు.

ఊబకాయంతో ఉన్నట్లయితే, గోరువెచ్చని నీటితో తేనెను తీసుకోవచ్చు. కఫం, బాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ల విషయంలో తేనెను తీసుకుంటే ఫలితం వుంటుంది. ఎలాంటి అలర్జీ వచ్చినా కూడా తేనెను తీసుకోవచ్చు. సన్నగా వున్నవారు ఒళ్లు చేయడానికి పాలలో తేనె కలుపుకుని సేవించాలి. నిద్రలేమితో బాధపడుతుంటే, ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒక చెంచా తేనె సేవిస్తే చాలు.

## టీడీపీ జనసేన బీజేపీ కూటమి మేనిఫెస్టోలో కీలక హామీలు

మెగా డీఎస్సీపై మొదటి సంతకం
సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంపు
ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం
మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
దివ్యాంగులకు పింఛను రూ.6 వేలకు పెంపు
బీసీలకు 50 ఏళ్లకే రూ.4 వేలు పింఛను
18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500
యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు
నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి
తల్లికి వందనం కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు
రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం
వాలంటీర్ల గౌరవవేతనం రూ.10 వేలకు పెంపు
పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం, నిర్మాణం
ఇసుక ఉచితం.. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం
ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్.. స్వచ్ఛమైన తాగునీటి సరఫరా
భూ హక్కు చట్టం రద్దు.. కరెంటు ఛార్జీలు పెంచబోమని హామీ
చేనేత కార్మికులకు మగ్గం ఉంటే 200.. మర మగ్గాలుంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
పెళ్లి కానుక కింద రూ.లక్ష అందజేత.. విదేశీ విద్య పథకం పునరుద్ధరణ
పండుగ కానుకలు మళ్లీ ప్రారంభం.. నాణ్యతలేని మద్యాన్ని అరికట్టి, ధరల నియంత్రణ
ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పథకాల పునరుద్ధరణ
చేనేతలకు ప్రత్యేక విధానాలు, పథకాలు
ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25వేల గౌరవ వేతనం
మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20వేలు ఆర్థిక సాయం.. 217 జీవో రద్దుకు హామీ.. బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం
స్వర్ణకారులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకుంటాం
డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు
చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు
ఆడపిల్లల విద్యకోసం 'కలలకు రెక్కలు పథకం' ప్రారంభం
ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలకు రూ.10లక్షల రాయితీ
ఎన్డీఏ తెచ్చిన 10శాతం ఈబీసీ రిజర్వేషన్లు అమలు
చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో సంప్రదింపులు
బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు
ఉద్యోగుల సీపీఎస్ సమీక్షించి, సరైన పరిష్కార మార్గం
ఔట్‌సోర్సింగ్, అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం
కాపు సంక్షేమం కోసం రూ.15వేల కోట్లు ఖర్చు చేస్తాం
ఆదరణ పథకం కింద ఏటా రూ.5వేల కోట్లతో పరికరాలు
అగ్రవర్ణాల్లో ఉండే పేదలకు కూడా న్యాయం
ఇప్పటికే మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్లు కట్టించి ఇస్తాం
దోబీ ఘాట్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10శాతం రిజర్వేషన్లు
వడ్డెరలకు క్వారీల్లో 15శాతం రిజర్వేషన్లు. రాయల్టీ, సీనరేజీల్లో మినహాయింపు
జర్నలిస్టులకు అక్రిడేషన్ల విషయంలో కూడా నిర్ణయం, మంచి చేస్తామని హామీ
న్యాయవాదులకు ప్రభుత్వ స్టైఫండ్ కింద రూ.10వేలు
లా అండ్ ఆర్డర్ విషయంలో సరైన నిర్ణయాలు
రాజధానిగా అమరావతి కొనసాగింపు
ప్రతి మండలంలో జనరిక్ మందుల దుకాణాలు
అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం
రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్య బీమా
అందరికీ డిజిటల్ హెల్త్‌కార్డులు
విజయవాడలో హజ్ హౌస్ నిర్మిస్తాం
ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల.





టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, మరికొందరు IAS, IPS అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు.
ఉండవల్లి, (విశాఖ సమాచారమ్)

## చట్టసభలు బీసీలకు రిజర్వేషన్లతోనే భారత దేశంలో ప్రజాస్వామ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నూతన పార్లమెంటు ఎంపీలకు స్వాగతం సుస్వాగతం జాతీయ స్థాయిలో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కోసం సాధించే ప్రయత్నంలో అన్ని రాజకీయ పార్టీల్ని గత 20 సంవత్సరాలుగా ఢిల్లీ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న బీసీ ఫైర్ బ్రాండ్ లీడర్ ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ నూతనంగా వివిధ రాష్ట్రాల నుంచి గెలిచిన ఓబీసీ ఎంపీలకు స్వాగతం పలికేందుకు ఢిల్లీ పయనమయ్యారు.

విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి ఢిల్లీ బయలుదేరిన ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రధాన నరేంద్ర మోడీ గారు 70 సంవత్సరాలుగా జరగని బిసి కమిషన్ కు చట్టబద్ధత ఇచ్చి ఉన్నారని అలాగే నేషనల్ బీసీ కమిషన్ కి కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గంలో బీసీలు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయవలసిందిగా బీసీ కమిషన్ ద్వారా కోరి ఉన్నామని వివిధ రాజకీయ పార్టీలు వారి యొక్క ఏజెండాలో చట్ట సభలలో బీసీల రిజర్వేషన్ కోసం జాతీయస్థాయిలో కులగణలలో బీసీల జన గణన ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ కూడా తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిందని దీర్ఘకాలికంగా ఉన్నటు వంటి బీసీ ఉద్యోగుల ప్రమోషన్ లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని రాజకీయ పార్టీలను సంప్రదింపులు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టుగా కర్రి వేణుమాధవ్ విశాఖపట్నం నుంచి ప్రకటించారు వీరితోపాటుగా ఆంధ్ర ప్రదేశ్ బీసీల లాయర్ల అసోసియేషన్ నాయకుడు కొమ్మజు సతీష్ కూడా ఉన్నారు.

## పెందుర్తి నియోజకవర్గంలో చరిత్ర సృష్టించిన పంచకర్ల



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ లో పెందుర్తి నియోజకవర్గం నుంచి కూటమి జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు 87 857 ఓట్ల మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించారని మేజర్ పంచాయితీ పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు అన్నారు. పార్టీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఉమ్మడి అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు .టీడీపీ నేత పైలా రామచంద్రరావు అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరవాడ గ్రామం నుండి వైకాపా కంటే ఎక్కువ మెజారిటీ ఇచ్చినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధి కొరకై ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీను, పరవాడ టిడిపి పార్టీ అధ్యక్షులు పైల సన్యాసినాయుడు, జనసేన పార్టీ నాయకుడు చుక్క నాగు, చీపురుపల్లి సన్యాసిరావు, వార్డ్ మెంబర్ గండి ఈశ్వరరావు, సిరిపురపు రాజేష్, గేడ్డం రామారావు, గండి చాంగిరి శ్రీనివాస్ రావు, చిరికి అప్పారావు, నూకరాజు, గండి అప్పారావు, రెడ్డి మెకానిక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే గౌరవ పెద్దలు పవన్ కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి, గెలుపొందడానికి అసెంబ్లీలో అడుగుపెట్టడానికి అవకాశాన్ని కల్పించిన అధినేతకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యే లు, పెద్దలు వేణు గారు, సునీల్ గారు, జగన్ గారు పాల్గొన్నారు.

## సమత కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక సమత కళాశాల ఎన్.ఎస్.ఎస్ మరియు గ్రీన్ ప్లాంట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమం లో భాగంగా 2024 సంవత్సరానికి భూమి పునరుద్ధరణ ఎడారీకరణ మరియు కరువు స్థితిస్థాపకత అనే ఉద్దేశంతో పర్యావరణ దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ బోర్డ్ చైర్మన్ ముకుంద గారు తెలియజేశారు. అనంతరం గ్రీన్ ప్లాంట్ ఫౌండర్ డాక్టర్ రత్నం గారు మాట్లాడుతూ పర్యావరణాన్ని సంరక్షించడం గురించి అవగాహన పెంచడానికి మరియు ప్రకృతిని తేలికగా తీసుకోవద్దని తెలియ జేయడానికి ఈ కార్యక్రమం చేస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవానికి కింగ్డమ్ ఆఫ్ సౌదీ అరేబియా దేశం ప్రాతినిధ్యం వహిస్తుందని, ప్రతి సంవత్సరం జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామని , మరియు పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శ్రీనివాసరావు గారు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ ఎస్ . విజయ రవీంద్ర గారు మరియు వృక్షశాస్త్ర అధ్యాపకురాలు రాజ్ ప్రవీణ గారు ఎన్.ఎస్.ఎస్ పి.ఓ లు డాక్టర్ బి .రాజేష్ కుమార్ గారు , జి రామకృష్ణ గారు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 15వ తేదీ లోపు రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు

ఈనెల ఆఖరిన చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్ రెడ్డి పదవీ విరమణ కానున్న నేపథ్యంలో త్వరలో నూతన చీఫ్ సెక్రటరీ నియామకం.

సీనియర్ ఐఏఎస్ అధికారులు... G. సాయి ప్రసాద్, ప్రవీణ్ ప్రకాష్, సల్మాన్ ఆరోగ్యరాజ్, షాషిభూషణ్ కుమార్, ప్రద్యుమ్న, ఏ. బాబు లకు ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారు.

ఇటీవల పదవి విరమణ చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబి.వెంకటేశ్వరరావు కు ప్రభుత్వంలో కీలక పదవి దక్కనుంది.

రాష్ట్రంలో అమలవుతున్న లిక్కర్ పాలసీ పై, ఇరిగేషన్ శాఖలో రివర్స్ ట్రేండరింగ్, పోలవరం నిధులపై, ఇసుక రీచ్ లో టెండర్లు, అమలవుతున్న మైన్స్ పాలసీ పై జ్యుడిషనల్ ఎంక్వైరీ వేనున్నట్లు సమాచారం.

## విజయచంద్ర గెలుపు

### నియోజకవర్గం అభివృద్ధికి మలుపు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బిజెపి, టిడిపి, జనసేన కూటమి ద్వారా మన రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందనిబి జె పి కన్వీనర్ సొండి సంజీవ్ మాస్టర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మన పార్వ తీపురం నియోజకవర్గ ము అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావించి విజయ చంద్ర ని ఎవరూ ఊహించని మెజార్టీతో గెలిపించారు. అందులకు బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు కి, బీజేపీ జిల్లా స్థాయి మండల, పట్టణ, స్థాయి అధ్యక్ష కార్యదర్శులకు, కార్యకర్తలకు, ముఖ్యముగా నియోజకవర్గ పరిధి టిడిపి అగ్ర నాయకులకు జనసేన సైన్య అగ్ర నాయకులకు,ప్రతి ఒక్క కార్యకర్తలకు, అందరికీ బిజెపి తరపున బిజెపి కన్వీనర్ గా కృతజ్ఞతలు తెలుపుకుంటున్న మీ అభిమాని సొండి సంజీవి మాస్టర్. చాలామంది లెక్కలు ఊహలు తలక్రిందులయ్యాయి. ఎమ్మెల్యే విజయ చంద్ర పేద,మధ్యతరగతి,వ్యాపార, ఉద్యోగస్తు లు మొదలగు ప్రజల స్థితిగతులు తెలిసిన వ్యక్తి. ఉన్నత చదువరి. కావున నియోజకవర్గాని అభివృద్ధి పథంలో నడిపి అందరి మన్నలను పొందగల సమర్థత కలిగిన మన ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే విజయ్ చంద్ర ధన్యవాదములు.

## ఈవిఎంలు తరలింపు



**విజయనగరం:** ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో, ఈవిఎంలు, పోస్టల్ బ్యాలెట్లను గోదాములకు తరలించారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో బుధవారం ఉదయం ఈ ప్రక్రియ నిర్వహించారు. నెల్లిమర్ల ఈవిఎం గోదాముల్లో ఒక్కో నియోజకవర్గానికి రెండు గదులను సిద్ధం చేసి, పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు వినియోగించిన ఈవిఎం మిషన్లను వేర్వేరుగా భద్రపరిచారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవిఎంలను లెండి, జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలల నుంచి గోదాములకు తరలించారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్‌ను కూడా జిల్లా ట్రెజరీ స్ట్రాంగ్ రూముకు తరలించి భద్రపరిచారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల అసంతృప్తి గమనించలేక పోయాం. వ్యవస్థలో లోపాలు వున్నాయి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గత ఆరు ఏళ్లుగా రాజకీయాల్లో వున్నాను. తనకు సహకారం ఇచ్చిన వైసిపి శ్రేణులు, మిత్రులు, మీడియాకు ధన్య వాదాలు. నియోజక వర్గంలో 2019 నుంచి 2024 వరకు నిజాయితీ రాజకీయాలు చేశాను. వ్యాపారాలు పక్కన పెట్టి ప్రజా సేవ చేశాను. అధికారుల సమన్వయంతో పని చేశాను వ్యక్తి గత జీవితం పక్కన పెట్టీ ప్రజలకు అందుబాటులో ఉన్నాను ప్రజల తీర్పు స్వాగతిస్తున్నారు. ప్రజల అసంతృప్తి గమణించలేక పోయాం. ప్రజలు పార్టీలను ఏమార్చడం ఓటు వేసి తీర్పు ఇవ్వడం ఇదే తొలిసారి. ఉత్తర విజేత విష్ణు కుమార్ రాజు, కూటమికి శుభాకాంక్షలు. విశాఖ అభివృద్ధి కోసం పిచ్చి ప్రేమగా పని చేశాను. ఎన్నికల తరువాత అభివృద్ధి కోసం పని చేస్తారు. ఉత్తరాంధ్రలో నేతల్లో ఐకమత్యం లేక వెనుకబాటు. వైఎస్ఆర్ హయంలోనూ, జగన్ హయంలోనే అభివృద్ధికి కృషి జరిగింది. విశాఖ ప్రజలు మంచివారు. వలస వచ్చిన వారు అభివృద్ధి సాధించారు. కూటమి పార్టీలు అనుకున్నది సాధించారు. ఓట్లు బదిలీ సక్రమంగా జరిగింది. 2019 లో లక్షా ఐదు వేల ఓట్లు. ఈ ఎన్నికల్లో కూడా అవే సంఖ్యలో ఓట్లు. పార్టీ క్యాడర్ కి ప్రజలు మధ్య గ్యాప్ వచ్చింది. ప్రజలకు చేసిన మేలు చెప్పలేక పోయాం. వ్యవస్థలో లో పాలు వున్నాయి. పథకాలు లబ్దిదారులు ను ఓట్లు రూపంలో మలచుకోలేక పోయాం. ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలు అభివృద్ధి కోసం కృషి చేయాలి. వైసిపి శ్రేణులకు ధన్య వాదాలు . ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటాను. సాలిగ్రామ పురంలో రహేజ గ్రూప్ ఆధ్వర్యంలో ఇన్చార్బిట్ మాల్ నిర్మాణంతో 15 వేల మందికి ఉపాధి కలుగుతుంది. తాను ఎలాంటి భూ ఆక్రమణలు చేయలేదు. కూటమి హామీలు ప్రజలను ఆకర్షించాయి. మీడియా సమావేశంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, వైసిపి నేతలు బాణాల శ్రీనివాసరావు, చోక్కకుల వెంకట రావు, రవి, రవి రాజు, హజ్రత్ అలీ, వైసిపి మహిళా ఉపాధ్యక్షురాలు పేడాడ రమణ కుమారీ, ఆ డా రీ దివ్య కళా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు రాజీనామా



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 2024 ఎన్నికలలో రాష్ట్రంలోనూ.. అనకాపల్లి లోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెంది,ప్రభుత్వ కాలపరిమితి ముగిసిన సందర్భంగా నైతిక బాధ్యత వహిస్తూ తాము తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్టు చైర్మన్ కొణతాల మురళీకృష్ణ మరియు ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు లు తెలియజేసారు. ఈఓ , సహాయ కమీషనర్ బండారు ప్రసాద్ కి తమ రాజీనామా పత్రం అందజేశారు. ఈ సందర్భం గా చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తలు మాటాడుతూ.. 2023 ఆగష్టు 30 న రాష్ట్ర ముఖ్యమంత్రివై. యస్. జగన్మోహనరెడ్డి ,రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధ్ ఆశీస్సులతో అమ్మవారి దేవస్థానం లో ప్రమాణ స్వీకారం చేసామని,చరిత్ర లో నిలిచిపోయే అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం లో పాలుపంచుకొనే అదృష్టం తమకు దక్కిందని, ఎన్నికల కోడ్ పరంగా అమ్మవారి కొత్త అమావాస్య జాతర లో పాల్గొనలేకపోయామనే వెలితి ఉన్నప్పటికీ తమ హయాములో దసరా ఉత్సవాల, సంక్రాంతి సంబరాలు లాంటి అనేక కార్యక్రమాలను నిర్వహించే అవకాశం అమ్మవారు కల్పించారని అన్నారు. తమ కాలపరిమితిలో తమ విధినిర్వహణ లో సహకారం అందించిన ఈఓ మరియు సహాయ కమీషనర్ బండారు ప్రసాద్ కు,అర్చకులకు, ఆలయ సిబ్బంది కి, శ్రీ నూకాంబిక అమ్మవారి భక్త బృందాలైన అదిబాబు అమావాస్య యూత్, మాలాధారణ సంఘం, భజన మండలి వారికి, దాతలకు తమ ధర్మకర్తల మండలి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## నిస్వార్థంగా ప్రజలకు సేవ చేశాం!



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నిరంతరం ప్రజలతోనే ఉండి నిస్వార్థంగా సేవలందించినప్పటికీ వారు ఆదరించకపోవడం పట్ల చింతిస్తున్నామని దక్షిణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. దక్షిణ వైసీపీ శ్రేణులతో బుధవారం ఉదయం ఆశీలమెట్ట కార్యాలయంలో సమావేశం అయ్యారు. ముందుగా తాను అందించిన సేవలో ప్రతి అడుగులో అడుగు వేస్తూ నడిపించిన కార్యకర్తలు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు ఓటములు సహజమని.. ఎవరు అధైర్యపడవద్దని కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధితో పాటు, తాను కూడా సహాయం అన్నవారికి సొంత నిధులతో ప్రజలకు ఇంటి వద్దకు వెళ్లి సాయం అందించి అండగా నిలిచామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందించడంలో ఇంతకన్నా ఎవరు చేస్తారన్నారు. కోట్లాది రూపాయలు అవినీతి లేకుండా ప్రజల ఖాతాల్లోకి చేరవేస్తే ఫలితంగా

అవ్వ తాతలు, మహిళలు అందించిన ఆశీర్వచనాలు ఏమయ్యాయో అనే సందేహం కలుగుతుందన్నారు. దక్షిణంలో మా మత్స్యకారుల కోసం, ముస్లిం సోదరులు, ప్రజల కోసం వారంలో మూడు రోజుల ప్రజాదర్బార్లు పెట్టి సేవలందించామన్నారు. కుటుంబ సభ్యుల కన్నా ప్రజల కోసం సమయాన్ని ఎక్కువ కేటాయించి వారికి అందుబాటులో ఉన్నప్పటికీ ఓటమిపాలయ్యామన్నారు.

నిజంగా ఓటమి చెందితే ఇంత దారుణంగా ఫలితాలు వెలువడటం పార్టీ క్యాడర్లో పలు అనుమానాలకు దారి తీశాయన్నారు. ఓడిన..గెలిచిన ప్రజల పక్షాన పనిచేస్తామని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.

గెలిచిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మంచి జరిగేలా సేవలు అందాలని ఆకాంక్షించారు. సమావేశంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు కొండమ్మ, తోట పద్మావతి, చెన్నా జానకిరామ్, మాసిపోగు మేరీ జోన్స్ రాజు, రామానంద్, మాజీ కార్పొరేటర్ అమ్మాజీ, దక్షిణా వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు వందనం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 80వ వార్డులో ఉన్న చినరామస్వామి కోవెల వద్ద జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాలో తెలుగుదేశం,జనసేన,బిజెపి బలపర్చిన కూటమి అభ్యర్థులు విజయ దుందుభి మ్రోగించిన సందర్భంగా చిన్న రామస్వామి కోవెలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీలిచ్చిన మహిళలను అభినందిస్తూ తెలుగుదేశం పార్టీ 80వ వార్డు ఇంచార్జ్ బొడ్డేడ జోగినాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొని స్వీట్లు పంపిణీ చేశారు. జోగినాయుడు మాట్లాడుతూ ప్రజలుఇచ్చినతీర్పుఅమోఘమైనదని,అనకాపల్లిలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ కు 65,764 మెజార్టీ పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ కు 2,96,530 మెజార్టీ ఇచ్చిన ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ రుణం తీర్చుకోలేనిదని,జోగినాయుడు అన్నారు. బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టోలో మహిళా సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టి వాటిని చంద్రబాబు గ్యారంటీగా అమలు చేస్తారని జూలై నెల నుండి 7000 రూపాయలు చెల్లిస్తారని తరువాత నెల నుండి 4000 చొప్పున ప్రతి నెల ఇంటి వద్ద చెల్లిస్తారని రమణ బాబు అన్నారు. వాణిజ్య విభాగ జిల్లా అధికార ప్రతినిధి కర్రి మల్లేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారవేత్తలు నేటి నుండి స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోవచ్చని ఎటువంటి అరాచకాలు అన్యాయాలు ఉండవని ప్రశాంతమైన వాతావరణంలో వ్యాపారాలు కొనసాగించుకోవడానికి కూటమి ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందని మల్లేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిమేర మణి కర్రి శివ కర్రి కృష్ణారావు పెంటకోట చంద్రరావు కర్రీ హేమంత్ కాండ్రేగుల బుజ్జి పెంటకోట గణేష్ కర్రి సీతయ్య నాయుడు కర్రీ సేమియా రాము రాపేటి రాము దాడి కోటేశ్వరరావు విల్లూరి సత్తిబాబు మళ్ళ వెంకటేష్ విల్లూరి నర్సింగరావు అందే హేమంత్ దాడి నూకేశ్వరరావు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్టార్మ్ సిరీస్ లో న్యూ గ్లోస్టర్ ను విడుదల చేసిన ఎంజీ ఇండియా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 100 ఏళ్ల వారసత్వ బ్రిటీష్ ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజీ (మొర్రిస్ గరాజ్స్), డిజర్ట్ స్టార్మ్ మరియు స్నోస్టార్మ్ సిరీస్ లో కొత్త ఎంజీ గ్లోస్టర్ ను భారతదేశంలో పరిచయం చేసింది. కొత్త ఎంజ్ గ్లోస్టర్ స్టార్మ్ సిరీస్ సూక్ష్మంగా రూపొందించబడింది మరియు మరింత విలాసవంతమైన మైన మరియు బోల్ట్ రూపం అందిస్తోంది. బ్లాక్ స్టార్మ్ ఎలిమెంట్స్ "తో ప్రేరణ చెంది కొత్త ఎంజి గ్లోస్టర్ డిజర్ట్ స్టార్మ్ డీప్ గోల్డెన్ ఎక్స్ టీరియర్ స్నోస్టార్మ్ లభిస్తోంది. వెళ్లిన ప్రతి చోట ఖచ్చితంగా ఆకట్టుకునే డ్యూయల్ టోన్ 36 మరియు టెరియర్ లో

కొత్త గోస్టర్ గోపర్ట్ డిజర్ ఫార్మ్ డీప్ గోల్డెన్ ఎక్స్ టీరియర్ టీరియర్ యొక్క యొక్క ఆకట్టుకునే ఆకట్టుకునే కాంట్రాస్ట్ ! బ్లాక్ గ్రిల్ నుండి రెడ్ క్లాల్లిపర్స్ ఆదేశించే LED ల్యాంప్స్ మరియు హైల్యాండ్స్ మిస్ట్ ఎస్ఈడీ టెయిల్ ల్యాంప్స్ ఒక రహస్యాన్ని చేరుస్తున్నాయి, ఆల్-బ్లాక్ డోర్ హ్యాండిల్స్, డివిల్కి (డ్రై లైట్ ఓపెనింగ్) అలంకరణ, రూఫ్ రైల్స్, స్పాయిలర్ మరియు ఫెండర్ అలంకరణ కూర్పును పూర్తి చేసి ప్రతీ డ్రైవ్ డ్రైవ్ ను స్టైల్ స్టేట్మెంట్గా మరియు సామర్థ్యంగా చేసాయి. కొత్త గోస్టర్ డిజర్ట్ స్టార్మ్ బ్లాక్ ఇంటీరియర్ డ్రైవింగ్ అనుభవాలను మెరుగుపరచడానికి ఉద్దేశించబడింది. 1. అఫ్ హెూల్ పైరి 'ల్ సైరి నుండి ట్రిమ్స్ వరకు, ప్రతి ఎలిమెంట్ ఆకర్షణీయమైన మరియు ప్రీమియం పరిసరాలను చేరుస్తోంది. అదనంగా, వైట్ స్టిచింగ్ తో బ్లాక్ స్టీరింగ్ వీల్ వాహనం యొక్క రూపానికి సూక్ష్మమైన, విలక్షణతను చేరుస్తోంది.

కొత్త గ్లోస్టర్ స్నోస్టార్మ్ యొక్క నాజూకైన సిల్హటీ విలాసవంతమైన సొగసుదనం అందచేస్తుంది మరియు సాహసం మరియు అన్వేషణకు వేదికను సిద్ధం చేసింది. కొత్త ఎక్స్ టీరియర్ రంగులతో 'స్నోస్టార్మ్ స్నో పార్క్ డ్యూయల్ డ్యూం టోన్ పెరల్ నైట్ మరియు బ్లాక్ ఎక్స్ టీరియర్ ను చేర్చింది. రెడ్ ఇన్ సర్ట్స్ తో హెడ్ ల్యాంప్స్ మరియు రెడ్ యాక్సెంట్స్ లతో పెరల్ వైట్ లో హైలైట్ చేయబడిన ముందు మరియు వెనక బంపర్స్ ను కలిగి ఉంది.

## సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక జార్జి క్లబ్ ఆవరణలో గౌరీపతి మాస్టారు అధ్యక్షతన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెలవారి సమావేశాల సందర్భంగా వృద్ధులకు శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, బీపీ, షుగర్ వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈ నెలలో జన్మించిన సుమారు 20 మంది సభ్యులకు పుట్టినరోజు వేడుకలు జరిపించి శాలువాతో సత్కరించికేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పీవీ సుబ్బారావు , కోశాధికారి విల్లూరి సత్యనారాయణ , ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంబీ వి స్వామి, జాయింట్ సెక్రెటరీ మహేశ్వరరావు, కే వీరభద్ర రావు తమ్మి రాజు మాస్టారు, కే గాయత్రి తదితర 120 మంది సభ్యుల వరకు పాల్గొన్నారు.

## ఢిల్లీలో నారా చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికిన అనకాపల్లి ఎం.పీ సీ.ఎం రమేష్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం సాయంత్రం 4 గంటలకు ఎన్డీఏ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ చేరుకున్న నేపథ్యంలో సీ.ఎం రమేష్ ఢిల్లీ లో ఘనస్వాగతం పలికారు. కాబోయే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. చంద్రబాబు సైతం భాజపా అభ్యర్థి గా రాష్ట్రము లో అత్యధిక మెజార్టీ సాధించిన సీ.ఎం రమేష్ కి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా సీ.ఎం రమేష్ మాట్లాడుతూ ఈ రోజు ఉదయం వరాహ లక్ష్మి నరసింహస్వామి దర్శనం అనంతరం శ్రీకాకుళం ఎం.పీ కింజరపు రామ్మోహన్ నాయుడు తో కలిసి ఢిల్లీ కు చేరుకున్నాం అని నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని పదవి చేపట్టేందుకు జూన్ 8న ఢిల్లీలోని కర్తవ్యపథ్ లో ప్రమాణస్వీకార మహోత్సవం జరగనుంది అని ఈ కార్యక్రమానికి బీజేపీ పాలిత సీ.ఎం లతో పాటు ఎన్డీఏ కూటమి నేతలు హాజరుకానున్నారు తెలియజేశారు.



ఎన్నికల రిటర్నింగ్ అధికారి జేసి జాహ్నవి నుండి డిక్లరేషన్ సర్టిఫికెట్ అందుకుంటున్న కొణతాల రామకృష్ణ. అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం




ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED ®
HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# సినిమా



## కరెక్ట్ రూట్ లో కార్తికేయ..!



స్టార్ హీరోలేమో పాన్ ఇండియా సినిమాలతో అదరగొడుతుంటే తెలుగు ఆడియన్స్ కి సరికొత్త కథలను చెప్పేందుకు తమ కెరీర్ స్ట్రాంగ్ అయ్యేలా ప్రయోగాలు చేసేందుకు ముందుకొస్తున్నారు యువ హీరోలు. ముఖ్యంగా ప్రేక్షకులను మెప్పించడం కోసం వారు రకరకాల ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. యువ హీరోల్లో తన మార్క్ చాటేందుకు ఆసక్తిగా ఉన్న హీరో కార్తికేయ లేటెస్ట్ గా తన సినిమా భజే వాయు వేగంతో పాజిటివ్ టాక్ తెచ్చుకున్నాడు. ఆ తర్వాత అరడజనుకి పైగా సినిమాలు చేశాడు కానీ అవేవి వర్క్ అవుట్ కాలేదు. లాస్ట్ ఇయర్ బెదురు లంక అంటూ వచ్చి ఆడియన్స్ నుంచి సర్ ప్రైజ్ హిట్ అందుకున్నాడు కార్తికేయ. ఆ సినిమా ఇచ్చిన జోష్ తో భజే వాయు వేగం సినిమా చేశాడు. ఏదో హీరో అయ్యాం కదా ఏ సినిమా పడితే ఆ సినిమా చేద్దాం అన్నట్టు కాకుండా కెరీర్ ని పర్ఫెక్ట్ గా ప్లాన్ చేస్తూ మంచి కథలను చేయాలనే ఆలోచనతో ఉన్నాడు కార్తికేయ. చేసిన సినిమాల వల్ల తనను తాను మెరుగుపరచుకుని కొత్తగా ఆవిష్కరించుకుంటున్నాడు కార్తికేయ. భజే వాయు వేగం సినిమా ఓకే చేసే టైం లో దాదాపు 60 కథల దాకా విన్నా ఏది అంత కిక్ ఇవ్వలేదట. ఐతే భజే వాయు వేగం విన్న తర్వాత ఇదేదో వర్క్ అవుట్ అయ్యేలా ఉందని డైరెక్టర్ కి ఓకే చెప్పాడట. అంతకుముందు ఏమో కానీ భజే వాయు వేగం సినిమా తర్వాత కార్తికేయ సినిమా సెలక్షన్ మీద ఒక క్లారిటీ వచ్చింది. యువ హీరో కరెక్ట్ రూట్ లో వెళ్తున్నాడని అనిపిస్తుంది. బెదురులంక ముందు వరుస ఫ్లాపులు ఫేస్ చేసిన కార్తికేయ వలిమై, గ్యాంగ్ లీడర్ సినిమాల్లో నెగిటివ్ రోల్స్ కూడా చేశాడు. బెదురులంక హిట్ పడిన తర్వాత మళ్లీ జోష్ అందుకున్న కార్తికేయ భజే వాయు వేగం కి వచ్చిన రెస్పాన్స్ చూసి ఇది కదా అసలైన కిక్ అని అనుకుంటున్నాడు. ఫలితంతో సంబంధం లేకుండా హీరోల ఎఫర్ట్ చూసి కూడా అతనికి సక్సెస్ రావాలని ఆడియన్స్ కోరుకుంటారు. అలాంటి వారిలో కార్తికేయ ఒకరని చెప్పొచ్చు. భజే వాయువేగం తర్వాత కార్తికేయ చేసే సినిమాలో కచ్చితంగా సంథింగ్ స్పెషల్ ఉంటుందని ఆడియన్స్ ఎక్స్ పెక్ట్ చేసే ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు. సినిమా వెంట సినిమా చేయడం కాదు కంటెంట్ ఉన్న సినిమా చేస్తేనే ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తారన్న లాజిక్ పట్టేసిన కార్తికేయ ఇక మీదట కెరీర్ లో మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం ఉండదని చెప్పొచ్చు.

## రిద్ధికుమార్.. అందానికి మరో పేరేమో..



లవర్ మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టిన నార్త్ ఇండియన్ బ్యూటీ రిద్ధికుమార్. రాజ్ తరుణ్ కి జోడీగా ఈ అమ్మడు టాలీవుడ్ లోకి తెరంగేట్రం చేసింది. ఈ చిత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. తరువాత అనగనగా ఒక ప్రేమ కథ సినిమాలో రిద్ధికుమార్ నటించింది. వీటి తర్వాత మలయాళంలో హీరోయిన్ గా అవకాశాలు అందుకుంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ రాధేశ్యామ్ లో రిద్ధి కుమార్ కీలక పాత్రలో కనిపించింది. ఆమె మూవీలో కనిపించింది కొద్దిసేపే అయిన కూడా కథని మలుపు తిప్పే విధంగా ఉంటుంది. హిందీలోలోకి ఎంట్రీ ఇచ్చి సలామ్ వెంకీ మూవీలో కీలక పాత్రలో నటించింది. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతోన్న రాజాసాబ్ మూవీలో రిద్ధి కుమార్ ఒక హీరోయిన్ గా నటించింది. సినిమాలతో పాటు మూడు వెబ్ సిరీస్ లలో కూడా రిద్ధి కుమార్ నటించింది. ఇదిలా ఉంటే నార్త్ ఇండియన్ బ్యూటీస్ గ్లామర్ షో విషయంలో ఏ మాత్రం తగ్గరు. సినిమాలలో సాఫ్ట్, డీసెంట్ క్యారెక్టర్స్ చేసిన కూడా ఇన్ స్టాగ్రామ్ లో మాత్రం రెగ్యులర్ గా హాట్ హాట్ ఫోటోలతో అందాల ప్రదర్శన చేస్తూ ఉంటారు. అలాగే పేజ్ 3 ఈవెంట్స్ లలో కూడా నార్త్ ఇండియన్ బ్యూటీస్ అందాలు కనిపించేలానే డిఫరెంట్ అవుట్ ఫిట్ లతో ఎట్రాక్ట్ చేస్తూ ఉంటారు. తాజాగా రిద్ధి కుమార్ ఓ బ్యూటీ కంటెస్ట్ కి జడ్జ్ గా అటెండ్ అయ్యింది. ఈ ఈవెంట్ లో రిద్ధి కుమార్ గోల్డ్ కలర్ లాంగ్ ఫ్రాక్ ధరించి అదిరిపోయే లుక్ తో గ్లామర్ షో చేస్తూ ఎట్రాక్ట్ చేసింది. ఈ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసుకుంది. అవి కాస్తా ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. గోల్డ్ కలర్ అవుట్ ఫిట్ తో రిద్ధి ఏంజెల్ గా ఉందనే మాట ఆమె అభిమానుల నుంచి వినిపిస్తోంది. ఈ ఫోటోతో పాటు రిద్ధి కుమార్ ఓ స్టోరీ కూడా షేర్ చేసింది. 10 ఏళ్ళ క్రితం ఇదే బ్యూటీ కంటెస్ట్ లో పాల్గొని విన్ అవ్వడం ద్వారా తన మోడలింగ్ కెరియర్ స్టార్ట్ అయ్యిందని తెలిపింది. మరల అదే షోకి ఇప్పుడు జడ్జ్ గా రావడం చాలా ఆనందంగా, గర్వంగా అనిపిస్తోందని స్టోరీలో పేర్కొంది. ఏ పోస్ట్ పై నెటిజన్లు డిఫరెంట్ గా రియాక్ట్ అవుతూ ఉండటం విశేషం.

## మెగా సీక్రెట్ కనిపెట్టేసిన అమ్మడు..!



అన్ని బాగున్నా సరే గ్లామర్ ఫీల్డ్ లో కొంతమందికి లక్ కలిసి రాదు. అలాంటి అన్ లక్కీ హీరోయిన్స్ లిస్ట్ లో రాశి ఖన్నా ముందుంటుంది. బాలీవుడ్ లో కెరీర్ మొదలు పెట్టి తెలుగులో పాపులారిటీ తెచ్చుకున్న రాశి ఖన్నా ఇప్పుడు కోలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తుంది. తెలుగులో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేందుకు విశ్వ ప్రయత్నాలు చేసినా ఎందుకో వర్క్ అవుట్ కాలేదు. మొదట్లో తన నటనతోనే ఆకట్టుకుంటూ వచ్చిన రాశి ఖన్నా ఈమధ్య గ్లామర్ షోతో కూడా అలరిస్తుంది. తెలుగులో చేసిన సినిమాలన్నిటిలో స్కిన్ షోకి దూరంగా ఉన్న రాశి ఖన్నా కోలీవుడ్ వెళ్లాక సినిమాలతో ఎలా ఉన్నా ఫోటో షూట్స్ తో మాత్రం పిచ్చెక్కించేస్తుంది. అక్కడ కూడా స్టార్ స్టేటస్ తెచ్చుకోకపోయినా వరుస సినిమాలతో బిజీగా ఉంది. రీసెంట్ గా రాశి ఖన్నా అరణ్మనై 4 సినిమాలో నటించింది. ఆ సినిమానే తెలుగులో బాక్ గా రిలీజైంది. దశాబ్ధ కాలంగా సౌత్ సినిమాల్లో నటిస్తూ వస్తున్న రాశి ఖన్నా ఇక్కడ భాష నేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఐతే ఇప్పటికి కూడా తనకు ఇక్కడ భాష రాకపోయినా అవతల వారు మాట్లాడితే మాత్రం అర్థమవుతుందని అంటుంది. మనం చేస్తున్న సినిమాల్లో భాష అర్థం చేసుకుంటే ప్రేక్షకులకు మరింత దగ్గర అవ్వొచ్చు అంటుంది రాశి ఖన్నా. ఈ మెగా సీక్రెట్ అమ్మడు కాస్త లేట్ గా అర్థం చేసుకున్నా ఇప్పటికైనా గుర్తించిందని సంతోషపడుతున్నారు ఆడియన్స్. మనం చేస్తున్న పాత్ర దాని స్వభావం ఆ భాష అర్థమైతే నటీనటులకు పాత్ర పోషించడం ఇంకాస్త ఈజీ అవుతుంది. ప్రస్తుతం రాశి ఖన్నా కూడా అదే చెబుతుంది. తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తున్న తనకు అక్కడ భాష బాగా అర్థమవుతుంది. అందుకే అక్కడ సినిమాల్లో ఈజీగా నటించగలుగుతున్నా అని అంటుంది. తెలుగులో రాశి ఎన్ని ప్రయత్నాలు చేసినా సక్సెస్ మాత్రం అందుకోలేదు. టాలీవుడ్ తో పోల్చుకుంటే కోలీవుడ్ లో అమ్మడికి కాస్త లక్ కలిసి వచ్చినట్టే ఉందని చెప్పొచ్చు. తన సినిమాలతో ఎప్పటికప్పుడు తనను తాను కొత్తగా ప్రజెంట్ చేసుకుంటున్న రాశి ఖన్నా సౌత్ లో కెరీర్ ని ఇంకా స్ట్రాంగ్ చేసుకోవాలని చూస్తుంది. ఐతే అమ్మడికి తెలుగులో మాత్రం పెద్దగా అవకాశాలు రావట్లేదు.

## నాని సినిమా.. ఈసారి 200 కోట్లా?



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని.. వరుస హిట్లతో మంచి జోష్ లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దసరా, హాయ్ నాన్న చిత్రాలతో సూపర్ హిట్లు అందుకున్న నాని.. ఇప్పుడు వరుస చిత్రాలను లైన్ లో పెట్టారు. చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్న ఆయన.. ప్రస్తుతం సరిపోదా శనివారం చిత్రం చేస్తున్నారు. వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నాని ఈ మూవీ తర్వాత సుజీత్ తో వర్క్ చేస్తారని టాక్ వినిపించింది. కొన్ని రోజుల క్రితం మేకర్స్ రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. కానీ ఈ ప్రాజెక్ట్ నుంచి నిర్మాత డీవీవీ దానయ్య తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. బడ్జెట్ సమస్యలే అందుకు కారణంగా తెలుస్తోంది. ఇప్పుడు మరో ముగ్గురు నిర్మాతలు.. ఈ సినిమాను నిర్మించడానికి సిద్ధంగా ఉన్నారని సమాచారం. అలా ఈ ప్రాజెక్ట్ హోల్డ్ లోకి వెళ్లిందట. తనకు ఇప్పటికే దసరాతో మంచి హిట్ ఇచ్చిన శ్రీకాంత్ ఓదెలకు నాని మరో అవకాశం ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు నాని ఈ ప్రాజెక్ట్ పై దృష్టి పెడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయట. త్వరలోనే షూటింగ్ కూడా స్టార్ కానున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ బడ్జెట్ కు సంబంధించి ఇప్పుడు నెట్టింట ఓ వార్త చక్కర్లు కొడుతోంది. బడ్జెట్ అన్ని కోట్లా అని అంతా షాకవుతున్నారు. ఈ సినిమాను రూ.200 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా రేంజ్ లో శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే శ్రీకాంత్ ఓదెల.. తీసిన దసరా సినిమానే ఇప్పటి వరకు నాని కెరీర్ లో హైయెస్ట్ బడ్జెట్ మూవీ. ఇప్పుడు మళ్లీ ఆయనే నాని కెరీర్ లో మరో హైయెస్ట్ బడ్జెట్ సినిమా చేయనుండడం గమనార్హం. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. మూవీ సూపర్ హిట్ పక్కా అని నెటిజన్లు అంటున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఎస్ ఎల్ వీ సినిమాస్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారు. హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ మూవీలో నాని నయా లుక్ లో సందడి చేయనున్నారు. మరో కొత్త రోల్ లో అలరించనున్నారు. ఇప్పటికే సినిమాకు వర్క్ చేయనున్న టెక్నీషియన్స్ ను మేకర్స్ ఫిక్స్ చేసేశారు. త్వరలోనే అన్ని వివరాలను అనౌన్స్ చేయనున్నారు. మరి ఈ సినిమాతో నాని ఎలాంటి హిట్ అందుకుంటారో చూడాలి.

## మనమే.. ఎలా ఉండబోతోంది..



విభిన్న కథలతో ప్రేక్షకులకు ఎంటర్టైన్ చేసే దర్శకుడిగా శ్రీరామ్ ఆదిత్యకి మంచి పేరుంది. ఆయన తీసిన సినిమాలు మూడే అయిన కామెడీ టచ్ తో కథలని చెప్పే ప్రయత్నం చేస్తూ ఉంటారు. ప్రస్తుతం మనమే మూవీతో జూన్ 7న శ్రీరామ్ ఆదిత్య ప్రేక్షకుల ముందుకి రాబోతున్నారు. ఈ చిత్రంలో శర్వానంద్, కృతి శెట్టి హీరో హీరోయిన్స్ గా నటించారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మించింది. అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ మనమే మూవీ కథాంశం చెప్పే ప్రయత్నం దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య చేస్తున్నారు. మూవీ ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీరామ్ ఆదిత్య మనమే కథ గురించి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. ఈ కథ మన మధ్యలో మన జీవితాలలో జరిగేది అని చెప్పారు. సంభాషణలు కూడా నా జీవితంలో రెగ్యులర్ ఉపయోగించినవి ఉంటాయని అన్నారు. తల్లి దండ్రులు పిల్లల మధ్య ఒక అటాచ్మెంట్, భావోద్వేగాలు ప్రతి కుటుంబంలో ఉంటాయి. మా నాన్నతో నాకు చాలా అటాచ్మెంట్ ఉంటుంది. అలాగే నాకు కొడుకు పుట్టిన తర్వాత కూడా మా అబ్బాయితో అదే అటాచ్మెంట్ ఏర్పడింది. పిల్లల పెంపకంలో ఓ విధమైన సరదా వాతావరణం ఉంటుంది. అలాగే తెలియని ఉద్వేగం దాగి ఉంటుంది. వాటిని తెరపై దృశ్యరూపంలో చూపించాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. మనమే మూవీలో అలాంటి ఎలిమెంట్స్ అన్ని తెరపై చూపించబోతున్న. ప్రతి ఒక్కరు ఈ సినిమాకి కచ్చితంగా రిలేట్ అవుతారని శ్రీరామ్ ఆదిత్య చెప్పుకొచ్చారు. ఫ్యామిలీ ఎమోషన్స్ కి కాస్త కామెడీ జోడించి హీరో, హీరోయిన్, చంటి పిల్లాడికి ద్వారా చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. మూవీలో శర్వానంద్, కృతి శెట్టి రోల్స్ టామ్ అండ్ జెర్రీ తరహాలో ఉంటాయని పేర్కొన్నారు. శర్వానంద్ ఒకే ఒక్క జీవితం మూవీతో రెండేళ్ల క్రితం సూపర్ హిట్ కొట్టారు. ఆ కథ కూడా ఫ్యామిలీ ఎమోషన్స్‌తో తెరకెక్కినదే. ఈ సారి ఒక చిన్న పిల్లాడి చు ట్టూ ఎంటర్టైన్మెంట్ జోడించి చెప్పే ఎమోషనల్ డ్రామాతో ప్రేక్షకులని మెప్పించడానికి రెడీ అవుతున్నారు.

# నీట్ యూజీ 2024 ఫలితాల్లో 67 మందికి ఫస్ట్ ర్యాంకు



**న్యూఢిల్లీ:** నీట్ యూజీ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) జూన్ 4న వెల్లడించిన సంగతి తెలిసిందే. దేశ వ్యాప్తంగా మొత్తం 23.33 లక్షల మంది విద్యార్థులు నీట్ యూజీ పరీక్షకు హాజరుకాగా వీరిలో 13.16 లక్షల మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ నుంచి నీట్ యూజీ పరీక్షకు మొత్తం 79,813 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 77,849 మంది పరీక్ష రాశారు. ఇందులో 47,371 మంది కనీస అర్హత మార్కులు సాధించారు. దేశ వ్యాప్తంగా చూస్తే 67 మంది విద్యార్థులకు 99.997129 పర్సంటైల్ వచ్చింది. సాధారణంగా ఆలిండియా ఫస్ట్ ర్యాంకు ఒకరికో, ఇద్దరికో వస్తుంది. కానీ నీట్ యూజీలో మాత్రం ఏకంగా 67 మందికి రావడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేసింది. వీరందరికీ ఒకే పర్సంటైల్ వచ్చింది. ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ వచ్చిన వారిలో ఆంధ్రప్రదేశ్ నుంచి నలుగురు విద్యార్థులు ఉండటం విశేషం. ఫస్ట్ ర్యాంకు సాధించిన వారిలో 14 మంది అమ్మాయిలు, 53 మంది అబ్బాయిలు ఉన్నారు. రాజస్థాన్ నుంచి అత్యధికంగా 11 మంది విద్యార్థులు ఒకటో ర్యాంకు సాధించారు.

నీట్‌లో అర్హత సాధించిన వారందరికీ కౌన్సెలింగ్ నిర్వహించి ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి తదితర కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇక తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌కు చెందిన అనురన్ ఘోష్ అనే విద్యార్థి 77వ ర్యాంకు సాధించాడు. దీంతో ఈసారి తెలంగాణ నుంచి 100లోపు ర్యాంకు కేవలం ఒకరు మాత్రమే సాధించినట్లైంది. కాగా నీట్ యూజీ 2024 పరీక్ష మే 5వ తేదీన దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే.

# గ్రూప్ 2 పరీక్ష రెండు నెలలు వాయిదా వెయ్యాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నిరుద్యోగ యువత మార్పు కోరుతూ ఎన్నికలలో చేసిన కృషిని మరియు మా వినతులను గుర్తించి నిన్న కూటమి గెలిచిన వెంటనే, పవన్ కళ్యాణ్ గారు డీఎస్సీ త్వరలోనే ప్రకటిస్తామని గతంలో చంద్రబాబు గారు ఎన్నికల ముందు చెప్పిన మాటలను గుర్తు చేయడం అభినందనీయమని, ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత కుమార్ హర్షం వ్యక్తం చేశారు. జులై 28న నిర్వహించవలసిన గ్రూప్ 2 ప్రధాన పరీక్షను మరొక రెండు నెలలు వాయిదా వెయ్యాలని, ఇప్పటిదాకా అభ్యర్థులు ఎన్నికల విధులలో కొందరు, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులతో కొందరు నిమగ్నమై ఉండటం వల్ల చదువుకోడానికి మరికొంత సమయం కావాలి, కొత్త ప్రభుత్వం ,కొత్త బడ్జెట్ ఏర్పాటు చేసినప్పుడు కరెంట్ అఫైర్స్ లో ప్రశ్నలు కూడా మారుతాయి , కనుక ఇవన్నీ పూర్తయిన తర్వాత గ్రూప్ 2 పరీక్ష పెట్టాలి. గ్రూప్ 2 మాదిరిగానే ఏపీపీఎస్సీ వారు గ్రూప్ వన్ మరియు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులకు 1:00 ఎంపిక విధానాన్ని అమలు చేయాలి, గత 2023లో పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్ష వ్రాసిన అభ్యర్థులకు లోపం ఉన్న ప్రశ్నలకు గ్రేస్ మార్కులు వేసి ఆదుకోవాలి, గ్రంథాలయ శాఖ ఉద్యోగాలు భర్తీ చేయాలి, విశ్వవిద్యాలయాలలో బోధన, బోధనేతర సిబ్బందిని నియామకం చేయాలి, ఎస్సీ ,ఎస్టీ, బీసీ బ్యాక్లాగ్ ఉద్యోగాలన్నీ త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వాలి. ఇప్పటిదాకా జరిగిన ఆలస్యాన్ని గుర్తించి ఏపీపీఎస్సీ, ఏపీ డీఎస్సీ ఉద్యోగ వయోపరిమితి 47 సంవత్సరాలకు జనరల్ అభ్యర్థులకు పెంచి నోటిఫికేషన్లు ఇవ్వాలి, నిరుద్యోగ యువతకు చట్టసభలలో ప్రాధాన్యత ఇవ్వాలి అని పవన్ కళ్యాణ్‌ని, నారా లోకేష్‌ని, చంద్రబాబు నాయుడుని, పురందేశ్వరిని హేమంత్ లేక ద్వారా కోరారు.

# విస్మయానికి గురి చేసిన విశాఖ తీర్పు..!



వైఎస్ఆర్సీపీ అత్యధికంగా ఆశలు పెట్టుకున్న విశాఖ లో దారుణ పరాభవం ఎందుకు ఎదురైంది? గెలవడం సంగతి పక్కన పెడితే అసలు ఆ రికార్డు మెజారిటీ లు ఎలా సాధ్యం అయ్యాయి?. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ లు విశాఖ లోనే ఎందుకు వచ్చాయి? రాజధాని ఇస్తామని చెప్పినా ప్రజల తిరస్కృతి కి కారణాలేంటో? విశాఖ వాసులు రాజధానిని వ్యతిరేకిస్తున్నారా? ఎన్నో ప్రశ్నలకు ఈ ఫలితాలనే సమాధానంగా చూడాలా?

మామూలు ఓటమి అయితే అదృష్టం కలిసిరాలేదని సరిపెట్టుకోవచ్చు. కానీ ఘోర పరాజయం. భారీ ఓట్ల తేడాతో ఓటమి. విశాఖలో వైసీపీ అభ్యర్థులపై రికార్డు స్థాయి మెజారిటీలతో గెలిచారు కూటమి అభ్యర్థులు. గాజువాక నుంచి పోటీ చేసిన పల్లా శ్రీనివాస్ కి రాష్ట్రంలోనే అత్యధికంగా 95 వేల మెజార్టీ వచ్చింది. వైసీపీ అన్ని సమీకరణాలు లెక్కేసుకుని దించిన మంత్రి గుడివాడ అమర్నాథ్ పై పల్లా దాదాపు లక్ష మెజార్టీతో గెలవడం అందరి దృష్టినీ ఆకర్షించింది. వాస్తవానికి ఆ నియోజకవర్గంలో విపక్ష కూటమికి కొన్ని ప్రతికూల అంశాలున్నాయి. స్టీల్ ప్లాంట్ గాజువాక నియోజకవర్గంలోనే ఉండటంతో దాని ప్రభావం ఉంటుందనే చర్చ చివరిదాకా జరిగింది. బీజేపీకి మద్దతిస్తున్న టీడీపీకి ఓటేస్తే.. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణని ఆమోదించిన ట్లేనని వైసీపీ విస్తృతంగా ప్రచారం చేసింది. కానీ గాజువాక ప్రజలు ఆ వాదనని పట్టించుకోకుండా టీడీపీ అభ్యర్థికి రికార్డు స్థాయి మెజారిటీ ఇవ్వడం హాట్‌టాపిక్‌గా మారింది.

ఏపీలో రెండో అతిపెద్ద మెజారిటీ కూడా విశాఖ జిల్లా నుంచే వచ్చింది. అది కూడా టైట్ ఫైట్ ఉంటుందనుకున్న భీమిలి నియోజకవర్గంలో. భీమిలి వైసీపీ ప్రతిపాదిత పాలనా రాజధాని కేంద్రం. అలాంటి చోట 92వేల మెజారిటీతో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పై విజయం సాధించారు గంటా. 2019లో విశాఖ నార్త్ ఎమ్మెల్యేగా గెలిచాక గంటా పార్టీ మారతారని విస్తృత ప్రచారం జరిగింది. వైసీపీలో ఆయన చేరికని అవంతి శ్రీనివాస్ అడ్డుకున్నారన్న ప్రచారం కూడా నడిచింది. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ టీడీపీలో యాక్టివ్ అయి.. అధిష్ఠానాన్ని ఒప్పించి భీమిలి నుంచి పోటీ చేసిన గంటా శ్రీనివాస్‌కి 92వేల ఓట్ల మెజారిటీ లభించింది. వాస్తవానికి ఇది మెజారిటీలను చూసే ఎన్నిక కాదన్న చర్చ జరుగుతున్నా .. రాష్ట్రంలో చాలామందికి భారీ మెజార్టీలు వచ్చినా విశాఖలోనే అత్యధికంగా మెజారిటీలు రావడం అందరి అంచనాలని, ఆలోచనలని ప్రభావితం చేసింది.

2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ విశాఖని పాలనా రాజధానిగా చేసి సంపద సృష్టిస్తామని, అమరావతి కంటే విశాఖకే అనుకూలతలు ఎక్కువున్నాయని చెబుతూ వచ్చింది. రెండు సంవత్సరాలు కరోనాకాలం నడిచినా ఆ తర్వాత న్యాయపరమైన చిక్కులతో రాజధానిని షిఫ్ట్ చేయడానికి అవకాశం రాలేదని చెప్పింది. ఈసారి గెలిస్తే విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తానని, అక్కడినుంచే పాలన కొనసాగిస్తానని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారు. అయినా విశాఖ వాసులు ఇంత కసిగా వైసీపీని ఓడించడానికి కారణాలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాజధాని రావడం విశాఖవాసులకు ఇష్టం లేదన్నది ఓ వాదన. విశాఖవాసుల్లో ఎక్కువమంది దేశంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసి రిటైర్మెంట్ తర్వాత ఇక్కడికి వచ్చి స్థిరపడ్డ వాళ్లని ప్రశాంతత కోరుకునే వీరంతా రాజధానితో అలజడి పెరుగుతుందని భావించారన్న చర్చ కూడా బలంగానే ఉంది.

మూడురాజధానుల ప్రతిపాదనతో వైసీపీ ప్రభుత్వం విశాఖకు పెద్దపీట వేయటంతో.. తెలుగుదేశం కూడా రాజధాని విషయంలో స్పష్టమైన వైఖరిని చెబుతూ వచ్చింది. అమరావతి రాజధానిగానే రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తామని విశాఖని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దామని టీడీపీ క్లారిటీ ఇచ్చింది. టీడీపీతో పాటు దాని మిత్రపక్షపార్టీల నేతలు విశాఖకు వచ్చి మరీ రాజధానిపై తమ అభిప్రాయాన్ని క్లియర్‌కట్‌గా చెప్పారు. అయినా రాజధాని ఇస్తామన్న వైసీపీని కాదని అమరావతికే జైకొట్టిన టీడీపీకి ఆ స్థాయిలో మెజారిటీతో విశాఖ వాసులు ఇచ్చిన తీర్పుని వైసీపీ ఎలా చూస్తుందో మరి!

# కూటమి ఘన విజయం సందర్భంగా సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న రత్నాకర్ దంపతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అఖండ విజయం సాధించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ముఖ్యమంత్రి అవుతున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు సింహాచలంలోని కొలువై ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో రాబోయే ఐదు సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ దిగ్విజయంగా పరిపాలన సాగించాలని రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.


WORK FROM HOME
HEALTH, WEALTH & SECURITY OPPORTUNITY
ఇంటి నుండి పని చేయడం ద్వారా (హెల్త్ & వెల్త్)
అదనపు ఆదాయాన్ని సంపాదించడం కోసం... PART / FULL TIME
✓ గృహిణులు ✓ రిటైర్డ్ వ్యక్తులు ✓ విద్యార్థులు ✓ నిపుణులు ✓ వ్యాపారవేత్తలు ✓ ఉద్యోగులు
ఎటువంటి పెట్టుబడి లేకుండా రోజుకి 2 నుండి 3 గంటలు మీకు నచ్చిన సమయంలో...
మీకు నచ్చేవిధంగా... బిజినెస్ చేసుకుంటూ... అధిక ఆదాయం సంపాదించే అవకాశం...
దీనికి గాను ఎటువంటి విద్యార్హతలుగాని, అనుభవం గాని అవసరం లేదు.
NO BOSS / NO TARGET
మీ డబ్బు మాకు అక్కరలేదు. కొంచెం మీ సమయం మాకివ్వండి.
మా సెల్ నెంబరుకు మీ వివరాలు 9491359987 వాట్సప్ చేసి...
మా ఆఫీసుకు ఒక్కసారి వచ్చి .... పూర్తి వివరాలు అడిగి తెలుసుకోండి.
NO JOINING FEE | NO JOINING FEE


# ప్రతిపక్షంలో ఉన్నాసరే నిరంతరం పార్టీ శ్రేణులకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గత ఐదేళ్లుగా పార్టీ వెన్నంటి నిలిచి తనతో నడుస్తున్న ప్రతీ ఒక్క వైసిపి నాయకుడికి, కార్యకర్తకు అండగా నిలిచి ఎల్లవేళలా అందుబాటులో అంటా - మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు గత ఐదు సంవత్సరాల పరిపాలనా కాలంలో నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదములు - మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నిన్న వెలువడిన ప్రజా తీర్పును స్వాగతిస్తూ, ప్రజా తీర్పుకు శిరసా వహిస్తూ మన్యం జిల్లా నూతన శాసనసభ్యులకు, అరుకు పార్లమెంట్ ఎంపీ శ్రీమతి తనూజా రాణి కి శుభాకాంక్షలు తెలియజేస్తూన్నా - మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావుపార్వతీపురం నియోజకవర్గం వైసీపీ మాజీ శాసనసభ్యులు శ్రీ అలజంగి జోగారావు బుధవారం నాడు తన క్యాంపు కార్యాలయంలో తనని కలవడానికి విచ్చేసిన వైసీపీ శ్రేణులతో కలిసి సమావేశంలో మాట్లాడుతూ నిన్న వెలువడిన ప్రజా తీర్పును స్వాగతిస్తూన్నామని, ప్రజా తీర్పునకు కట్టుబడుతూ నూతనంగా ఎన్నిక కాబడిన మన్యం జిల్లా నలుగురు శాసనసభ్యులకు మరియు ఎంపీ సభ్యులు శ్రీమతి తనుజరాని కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని ఆయన తెలిపారు.

ఎల్లవేళలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి నిలిచిన ప్రతీ ఒక్క వైసిపి ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, జగనన్న అభిమానులకు, వైయస్అర్ ఆశయ సాధకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మీ అందరి ఆశీర్వాదాలతో గత ఐదేళ్ల పరిపాలన కాలంలో తనకు వెన్నంటే నిలిచి ప్రోత్సహించి నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్క వైసీపీ నాయకులకు, కార్యకర్తకు, ప్రజలు అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమే కాకుండా గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా మీ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇబ్బంది కలిగిన తానున్నాననే విషయాన్ని ఎవరు మరువరాదని అలానే నియోజకవర్గ ప్రజలకు ఎవరికీ ఏ ఇబ్బంది కలిగిన ఏ సమస్య పరిష్కారానికైనా తన వంతుగా ఎల్లప్పుడూ కృషి చేయడం జరుగుతుందని ప్రజా సమస్యలపై వారి గొంతుకుగా నిలిచి పోరాడడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, సీనియర్ నాయకులు పోల సత్యన్నారాయణ, వైస్ ఎంపీపీ సిద్దా జగన్నాథరావు, కౌన్సిలర్ సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


Sri Vishnu SCHOOL
SVS
20 YEARS
Just step in... we take Care of your Child
Madhurawada Behind MAX Show Room 8096077555
Bowdara Road 7330758318
ADMISSIONS OPEN
TRANSPORT - HOSTEL - LIBRARY - COMPUTERS - AFFORDABLE FEE - ETC.,
Hurry Up ! Admissions Open



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.ravi kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861


గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.